



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 29, జూలై, 2025


- ఆదివాసి గిరిజనుల దాహార్తి తీరేది ఎన్నడో!
- కష్టాలతో ఆదివాసుల సావాసం!
- కన్నెత్తి చూడని అధికార ఘనం!!





## అరణ్యానికి చేరువైన అడవి బిడ్డలు

ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - ఆధునిక యుగంలో నాగరికత వైపు అడుగులు వేసి అంతరిక్షంలో విహరిస్తుంటే కొందరు మాత్రం బాహ్య ప్రపంచానికి దూరంగా ఇంకా అడవి తల్లిని నమ్ముకుని జీవనం సాగిస్తూ కష్టాలతో సావాసం చేస్తూ మనుగడ సాగిస్తున్నారు. అభివృద్ధికి దూరంగా అనాగరికులుగా బ్రతుకును వెళ్ళదీస్తున్నారు. సుమారు 15-20 సంవత్సరాల క్రితమే అరణ్యానికి చేరువయ్యారు. అడవి తల్లి పై మక్కువతో జీవనం గడుపుతున్నారు. ఇప్పపువ్వు, చింతపండు లాంటి అడవి ఉత్పత్తులను సేకరిస్తున్నారు.చెలమల్లో నీటిని సేకరించి తాగుతూ పశుపక్షాదులతో కాలం వెళ్లదీస్తూ సోలార్ కరెంటు గుడ్డి దీపాలతో సౌకర్యానికి దూరంగా పేదరికాన్ని అనుభవిస్తున్నారు. సుమారు నేడు 30 -40 కుటుంబాల మంది ఉన్న ఆ గ్రామంలో ఇప్పటికి సరైన రహదారి లేక విద్య, వైద్యం, విద్యుత్ అందక ఇక్కట్లు పడుతున్నారు. సకాలంలో వైద్యం అందాలంటే భూసరాయి గొత్తి కోయ గ్రామంలో మాకు ఒక ఏఎన్ఎం ఆశ వర్కర్ నియమించాలని కోరుతున్నారు.

2లో



## ఖమ్మం జిల్లాలో ఎరువులు, యూరియా కొరత లేదు..

### రైతులకు సరిపడే నిల్వలు ఉన్నాయి..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ఎరువుల సంబంధ ఫిర్యాదులపై టోల్ ఫ్రీ నెం.1077 లకు కాల్ చేయాలి




- యూరియా అక్రమ రవాణా జరగకుండా అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు చేపట్టాం
- సింగరేణి మండలం కారేపల్లి సహకార పరపతి సంఘం ఎరువుల విక్రయ కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

7వ పేజీలో...

## లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



- సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కల్పించాలి
- వర్షాకాలం దృష్టా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి
- సింగరేణి మండలం కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జూన్- 28 : ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం వైద్యులపై ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలలో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం సింగరేణి మండలం కారేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఓ.పి. సేవలు, ఐ.పీ. సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి, ఫీవర్ రిజిస్టర్ లను పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.

2లో





## పచ్చని మొక్కలే అతని ప్రపంచం

- ఇంటినే మొక్కల గార్డెన్ గా మార్చిన వనజీవి దాట్ల వెంకటేశ్వర్లు
- ఔషధ మొక్కలు సైతం పెంచుతూ అనేకమందికి ఆరోగ్యం అందిస్తున్న వైనం
- మొక్కల పెంపకంతో పాటు సేవాగుణం కలిగిఉన్న పర్యావరణ ప్రేమికుడు
- పర్యావరణ పరిరక్షణకు చేసిన సేవలకుగాను అనేక అవార్డులు దాట్ల సొంతం
- పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని దాట్ల వెంకటేశ్వర్లు పిలుపు

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- నిత్యం తమతమ వ్యక్తిగత పనులతో తీరిక లేకుండా ఉండే మన జీవితాల్లో మన కుటుంబం, మనవాళ్ళు అంటూ వారికోసం బ్రతకడం తప్ప సమాజహితం అంటూ ఆలోచించేవారు నేటి సమాజంలో లేరనేది కాదనలేని సత్యం. అటువంటిది తన వ్యక్తిగత జీవితం, కుటుంబం మాత్రమే తనబాధ్యత అనుకోకుండా సమాజానికి తనవంతు ఏదైన చేయాలనే తలంపుతో పర్యావరణ ప్రేమికుడిగా మారారు వన ఉన్ సంరక్షకులు దాట్ల వెంకటేశ్వర్లు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన దాట్ల వెంకటేశ్వర్లు సింగరేణి ఉద్యోగి. చిన్నప్పటి నుంచి వెంకటేశ్వర్లుకు మొక్కలంటే మహా ఇష్టం. సింగరేణి ఉద్యోగం ఉన్నప్పటికీ మొక్కలపై తనమక్కువ ఏనాడూ తక్కువ కాలేదు. వన సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని నమ్మి మొక్కలే ప్రాణంగా జీవిస్తున్న గొప్ప వన ప్రేమికుడు దాట్ల.

2లో

# అరణ్యానికి చేరువైన అడవి బిడ్డలు

మొదటి పేజీ తరువాయి



ప్రభుత్వాలు మారిన ప్రజాప్రతినిధులు మారిన ఎప్పటికైనా వారి తలరాతలు మారుతాయనే గుడ్డి నమ్మకంతో ప్రభుత్వ సాయం కోసం దీనంగా ఎదురుచూస్తున్నారు. వృక్షాలను ఆసరా చేసుకుని గుంపుగా సేద తీరుతున్న అమాయక ఆదివాసులను పలకరించింది సూర్య ప్రతినిధి బృందం. జనాలను వీడి వనంలోకి బయలు ఎల్లిన వీరి 15 సంవత్సరాల ప్రయత్నాన్ని.. జీవన స్థితిగతులను తెలుసుకునే ప్రయత్నం చేసింది. రోజురోజుకు పెరుగుతున్న ఆధునికరణ సాంకేతిక సదుపాయాలను కాదని అరణ్యంలో జీవనం గడుపుతూ 2024లో కూడా 1980 నాటి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అక్కడి ఆదివాసి గొత్తి కోయలు, పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అన్నాడు మహాత్ముడు. కానీ అటువంటి ఆదివాసి గ్రామం పాలకులచే నిర్లక్ష్యానికి గురవుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల పరిధిలోని భూసరాయి, పెద్ద వెంకటాపురం, అడవి రామవరం, రాఘవపురం, రాయపాడు గ్రామ ఆదివాసులు 15 సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువుకు వలస వచ్చారు. ఐదు పది కుటుంబాలతో ప్రారంభమై వారి ప్రస్థానం నేడు 40 కుటుంబాలకు ఏర్పడి జనాభా కు చేరువైంది. ప్రపంచం నలుమూలల నుండి క్షణాల్లో వాట్సప్ ద్వారా ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం అందుకుంటున్న నేటి తరుణంలో ఎవరైనా వెళ్లి సమాచారం ఇస్తే తప్ప తెలుసుకోలేని దీనవ్యవస్థలో నేటికీ బ్రతుకులు వెల్లదీస్తున్నారు. అక్కడి ఆదివాసులు వైద్యం అందక ఇబ్బంది పడుతున్నారు.

**రహదారి మౌలిక సదుపాయాలు కల్పించండి**

అనారోగ్యం పాలైతే వైద్యం కోసం తీవ్ర సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆదివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన రోడ్డు మార్గం లేక ఆసుపత్రికి చేరుకోవాలంటే వారికి డోలి లేదా ద్విచక్ర వాహనమే దిక్కు గర్భిణీలు, వృద్ధులను ఇబ్బందులు పడుతున్నారు. అడవి ప్రాంతం కావడంతో నిత్యం విష ప్రాణులు సంచరించడంతో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బ్రతుకు వెలదీస్తున్నారు. తమకు రోడ్డు సౌకర్యం కల్పిస్తే ప్రాణపాయ సమయాల్లో 108 వాహనం రావడానికి వీలుగా ఉంటుందని, రావణ సౌకర్యం మెరుగుపడుతుందని తమ ప్రాణాలు నిలుస్తాయని ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే విష జ్వరాలు వచ్చి ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందేనని తమ కనీస వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండవని అడవి బిడ్డలు ఆవేదన చెందుతున్నారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ,చంటి పిల్లలకు పౌష్టికాహారం పొందేందుకు భూసరాయి గొత్తి కోయ కుటుంబాల ప్రజలు సైతం పక్క గ్రామానికి పెద్ద వెంకటాపురం వెళ్లాల్సి వస్తుందని తమ గ్రామంలోని మినీ అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదివాసులు కోరుతున్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న తమ బతుకులు మారలేదని ఆదివాసులు ఆవేదన చెందుతున్నారు.

**పనిచేయని చేతి పంపు**

రాయపాడు గ్రామ శివారులోని వలస ఆదివాసి గొత్తి కోయ కుటుంబాలకు నీటి సౌకర్యం లేక రెండు నెలల నుంచి అవస్థలు పడుతున్నారు. దాహార్తిని తీర్చలేని చేతిపంపు మాకొద్దు అంటూ ఆ గ్రామ వాసి ట్రాక్టర్ సహాయంతో తొలగించేందుకు ప్రయత్నించిన దుస్థితి నెలకొంది. వ్యవసాయ బోరును ఆశ్రయించి నీటిని తెచ్చుకుంటున్నారు. బ్రతుకు జీవుడా అని చత్తిస్గఢ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన ఆదివాసుల జీవన పరిస్థితులు మానవ సమాజాన్ని కన్నీటిని పెట్టించే విధంగా వారి జీవనం అంధకారంలోకి వెళ్లిపోయింది. వెలుగులో జీవించలేని ఆదివాసులు చీకటికే వాళ్ళ జీవితాలను అంకితం చేస్తూ పిల్లాపాపలతో బ్రతకడం అలవాటుగా మారిపోయింది. ఇప్పటికైనా ఇటువైపు ఏ అధికారులు ప్రజాప్రతినిధులు కన్నెత్తి చూడడం లేదని కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓట్ల కోసం తమ ప్రాంతానికి వస్తారని తమ బ్రతుకులు మారుస్తామని సదుపాయాలు కల్పన కృషి చేస్తామని ప్రభుత్వ పలాలను అందిస్తామని వాగ్దానాలు ఇచ్చి తర్వాత ముఖం చాటేస్తారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ తమ ప్రాంతాన్ని గ్రామంగా గుర్తించి చేతి పంపును మరమ్మత్తులు చేయించి ఉపయోగంలోకి తేవాలని ఆదివాసి అడవి బిడ్డలు కోరుతున్నారు.

# పచ్చని మొక్కలే అతని ప్రపంచం





మొదటి పేజీ తరువాయి

మొక్కలపై ఇష్టాన్ని చంపుకోలేక ఇల్లందు ఏరియా సింగరేణి సంస్థలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూనే తన ఇంటినే పచ్చని వనంలా మార్చుకున్నారు. వెంకటేశ్వర్లు ఇంటి పరిసరాలు మొత్తం రకరకాల మొక్కలతో దర్శనమిస్తు కళకళలాడుతూ కనిపిస్తుంటుంది. అనేక ఏళ్లుగా వివిధరకాల, అరుదైన మొక్కలను నాటుతూ వనజీవి, పర్యావరణ ప్రేమికుడిగా పేరొందారు. మొక్కలు నాటడమే కాకుండా నిత్యం ప్రజలకు పదులసంఖ్యలో మొక్కలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తున్నారు. అయినవారి గురించి కూడా పట్టించుకోని నేటిరోజుల్లో నాకెందుకులే అనుకోకుండా పర్యావరణ పరిరక్షణ తనబాధ్యతగా భావించి సమాజంలోని ప్రతిఒక్కరూ పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండాలనే సదుద్దేశంతో ఆదిశగా కృషిచేస్తున్నారు. పలురకాల మొక్కల కోసం తనఇంటికి వచ్చిన వారిని కాదనకుండా ప్రతిఒక్కరికీ పచ్చని మొక్కలను అందిస్తుంటారు. ఇల్లందు ప్రాంతమే కాకుండా ఇతర ప్రాంతాల నుండి సైతం పలురకాల మొక్కల కోసం నిత్యం ఆయన ఇంటికి పదులసంఖ్యలో ప్రజలు వస్తుండటం విశేషం. ఇతరులు కోరుకున్న, అడిగిన ఏమొక్క అయినాసరే వెంకటేశ్వర్లు ఇంట్లో దొరుకుతుందంటే అతిశయోక్తి కాదు. ప్రజలు మర్చిపోతున్న, కానరాని అరుదైన మొక్కలు సైతం పెంచుతూ పలురకాల వ్యాధులతో బాధపడేవారికి అండజేస్తు వారి ఆయుష్షు పెంచుతున్నారు. ప్రజలకు మొక్కలను అందించడమే కాకుండా ఆయా మొక్కల పరిస్థితిని సైతం తెలుసుకుంటూ పర్యావరణం పట్ల తనప్రేమను చాటుకుంటున్నారు. తన ఇంటిలో పెంచే మొక్కల్లో ముఖ్యంగా కిడ్నీ, షుగర్, బీపీ, థైరాయిడ్, ఆస్తమా, కండరాల బలహీనతకు సంబంధించిన మొక్కలు కూడా విరివిగా ఉంటాయి. ఇలా అతడి గార్డెన్లో ఇలాచీ, మధునాశిని (షుగర్ మొక్క), ఇన్సులిన్, కిడ్నీల్లో రాళ్లు కరిగించే రణపాల, నొప్పులను తగ్గించే కాడజెముడు, ఆస్తమాను తగ్గించే అడ్డరసం, దోమలను అరికట్టే లెమన్ గ్రాస్, లవ్ బర్డ్స్ మొక్కలు, మొగలిపువ్వు, బాగారా, తెల్లఈశ్వరి (సర్పాక్షరి), హనుమాన్ సింధూరం విత్తనాలు, కర్కాయలు, ఇండోర్ మొక్కలతో పాటు పూలు, పండ్లు వంటిఇలా అనేకరకాల మొక్కలు దాట్ల ఇంట్లో లభిస్తుండటం విశేషం. మొక్కల ప్రేమికులతో పాటు వ్యాధిగ్రస్తులు సైతం ఆయన ఇంటికి వచ్చి తమవ్యాధి నయం చేసుకున్న దాఖలాలు అనేకం ఉన్నాయి. ఖాళీ సమయాల్లో తనవద్దకు వచ్చిన వారికే కాకుండా స్వచ్ఛందంగా అనేకమంది ప్రజలను కలిసి వరికంకులను అందజేసి పర్యావరణం పట్ల బాధ్యతను తెలియజేస్తూ పక్షులకు నీటిని అందించాలని పర్యావరణ సేవకుడిగా వివరిస్తున్నారు. ఇంతేకాకుండా సహాయం అంటూ తనఇంటి తలుపు తట్టిన పేదవారికి తనవంతు సాయం చేసి తనలోని సేవాతత్పరతను చాటుకున్నారు. పర్యావరణ పరిరక్షణలో ఆయన చేసిన కృషికిగానూ మాజీ ప్రధాని పీవీ శతజయంతి ఉత్సవాలలో మన తెలుగుతేజం జాతీయ పురస్కారం, సావిత్రిభాయి పూలే, యూత్ ఐకాన్ అవార్డ్, పలు కళాశాలల ఎక్సెలెన్స్ అవార్డులు, స్వచ్ఛంద సంస్థల నుంచి సైతం అనేక పురస్కారాలు లభించాయి. ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమవంతుగా కృషిచేయాలని దాట్ల వెంకటేశ్వర్లు కోరారు. ప్రకృతి పట్ల తనప్రేమను చూపడంలో తనభార్య, కుటుంబీకుల మద్దతు మరువలేనిదని వారివల్లే తాను నేడు పర్యావరణ ప్రేమికుడిగా కీర్తిని ఘడించగలిగానని వారు ఆనందం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల ఆవశ్యకతను ప్రజలకు తెలియజేసి రాబోయే తరానికి అందజేయాలన్నదే తన సంకల్పమని ప్రకృతి ప్రేమికుడు, వనజీవి దాట్ల వెంకటేశ్వర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. మరి సమాజహితానికై వనజీవి చేస్తున్న కోరిక నెరవేరాలని మనమందరం ఆశిద్దాం.

# లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్యం పై సమగ్రంగా వివరాలు తెలిపి మందులు వాడే పద్ధతిని వివరించాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని, ఆరోగ్య కేంద్రం ఆవరణలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఆవరణంలో పిచ్చి మొక్కలు, ముండ్ల చెట్లు తొలగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, తదితర వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మలేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లలో ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన పరికరాలు,చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి తహసీల్దారు రమేష్, యంపిడివో రాజేందర్, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.





## ఏఐటియూసి సాయిలు మృతికి సిపిఐ సంతాపం

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ మాజీ ఏఐటీయూసీ కార్యదర్శి కంచర్ల సాయిల్ దశదినకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి సిపిఐ రుండం పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన బుర్గల దాసు దశదినకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు సిపిఐ జిల్లా సమితి సభ్యులు నిమ్మల రాంబాబు అన్నారపు వెంకటేశ్వర్లు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వర్క అజిత్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.





## భద్రాద్రి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పాల్వంచ వాసుల ఎన్నిక

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ఈనెల 26, 27 తేదీలలో అశ్వారావుపేటలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభలో పాల్వంచ నుండి భద్రాద్రి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నూతనంగా ఇట్టి వెంకట్రావు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.



## సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్‌లో ఇల్లందు నేతలకు చోటు





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** ఈ నెల26, 27వ తేదీలలో అశ్వరావుపేట లో జరిగిన సిపిఐ జిల్లా మూడవ మహాసభలలో ఇల్లందు నుండి కే సారయ్య, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య లను జిల్లా కార్యవర్గ సభ్యులుగా, బాస శ్రీనివాస్, ఎండి నజీర్ అహ్మద్, బొప్పిశెట్టి సత్యనారాయణ, మహిళా విభాగం నుండి కమటం చంద్రకళ, యువజన విభాగంలో ఉమాగాని హరీష్ గౌడ్, న్యాయవాదుల విభాగంలో ఎస్. సత్యనారాయణ ను ఎన్నుకున్నట్లు సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇల్లందు పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాసరావు తెలిపారు.

## కొత్తగూడెం ఒకటో టౌన్‌లో ఆకస్మిక తనిఖీలు

### అనుమానిత వ్యక్తులపై సమాచారం ఇవ్వండి

### సీఐ కరుణాకర్





కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్‌న్యూస్)– మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచనలతో ఒకటో టౌన్ సర్కిల్ పరిధిలో సోమవారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగినఈ తనిఖీల్లో కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్, లాడ్జిలు,వాహనాలతో పాటు ఇతర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులపై నిఘా ఉంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటారని స్పష్టం చేశారు. ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చర్యలను గమనించినా వెంటనే 100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదు చేసిన వారి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని పేర్కొన్నారు.

## వ్యక్తి అదృశ్యం.... కేసు నమోదు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని మద్రాస్తోండాకు చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైన కేసు సోమవారం నమోదైంది. టేకులపల్లి ఎస్ఏ ఏ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మద్రాస్తోతండాకు చెందిన బానోత్ సూర్యం (45) తండ్రి తరియా సూతరి పని చేస్తుంటాడు. ఈ క్రమంలో ఈ నెల 10న ఉదయం సూతరి పని కోసం రోజువారిగానే కొత్తగూడెం వెళ్ళి వస్తనాని చెప్పి వెళ్ళాడు. సాయత్రం వరకు ఇంటికి రాకపోవడంతో చూట్టుపక్కల వారికి బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకి లభించలేదు. సూర్యం భార్య శౌరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రజావాణిలో ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ జిపికి భూమిని కేటాయించాలి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇంద్రనగర్ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ స్థలం కేటాయించాలని, అదేవిధంగా సింగరేణి క్వార్టర్స్ నుండి వస్తున్న మురికి కాల్వ పై డ్రైనేజిని నిర్మించాలనీ సిపిఎం పార్టీనాయకులు ఇల్లందు మండల ఇందిరా నగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శికీ వినతిపత్రం సమర్పించారు. సుందరయ్య నగర్ లో సింగరేణి క్వార్టర్స్ డ్రైనేజీ సుందరయ్య నగర్‌లో అర కిలోమీటర్ మేర ప్రవహిస్తున్నదనీ, డ్రైన్ కట్టక పోవడం వల్ల మురుగు నీరు నిలువ ఉండి దోమలు, పిచ్చి మొక్కలు పెరిగి విష సర్పాలు ఇళ్లలోకి వస్తూ ప్రజల కు విష జ్వరాలు వస్తున్నాయనీ అన్నారు.సింగరేణి కాలువ నిర్మాణం చేయాలనీ, గ్రామ పంచాయతీ పిచ్చి మొక్కలు తొలగించాలనీ, మిషన్ భగీరథ పైప్ లైన్ వేయక పాత లైన్‌కు నీటి కనెక్షన్ ఇవ్వడం వల్ల నీరు రావడం లేదనీ కోరారు. ఇందిరా నగర్ గ్రామ పంచాయతీ మొత్తం ఆవాస ప్రాంతం లేని కారణంగా పక్కనే ఉన్న ఫారెస్ట్ భూమి పంచాయతీకి కేటాయించి అంగన్వాడీ, స్కూల్ కమ్యూనిటీ హాలు, శ్మశాన వాటిక,ఆటస్థలం, గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం సుందరయ్యనగర్ శాఖ ఆధ్వర్యంలో ఇందిరానగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందనీ పేర్కొన్నారు.ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల నాయకులు మన్నెం మోహన్ రావు శాఖ కార్యదర్శి కొడెం బోస్, ఎండీ అబ్బాస్, వజ్జా సురేష్ లు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రమైన బూర్గంపాడులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను సోమవారం ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు పరిశీలించారు. బూర్గంపా డులోని అంబేద్కర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని వారు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎవరైనా ఉంటే డ్వాక్రా సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు సహాయం తీసుకొని ఇండ్ల నిర్మాణాలను నిర్మించుకోవచ్చని తెలిపారు. ప్రజా పాలన కొన సాగిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల పక్షాన పేదలకు అవసరమైన సంక్షేమం, అభివృద్ధి పనులను చేపడుతుందని వారు అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ ఈ ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కైపు వరమ్మ, భజన సతీష్, కేసుపాక మహేష్, బర్ల నాగమణి, ఎస్. కె. ఛోటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి, జి ప్రవీణ్ కుమార్, 228 బూత్ కన్వీనర్ అలవాల దుర్గా ప్రసాద్, కో కన్వీనర్ నందిపాటి వెంకటేశ్వర్లు, కేసుపాక రాజేష్, తోకల వెంకటరమణ, కళావతి, గొడ్ల వెంకటేశ్వర్లు,మల్లేష్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో గాన లహరి మధుర గీతాల కార్యక్రమం



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి స్వరాంజలి ఏఎన్ఎస్ 24 టీవీ మీడియా జ్యోతి ఈవెంట్స్ ఆధ్వర్యంలో తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ కొరకు గాయని పూజారి జ్యోతి 12 గంటలపాటు నిర్విరామ చిత్ర గాన లహరి మధుర గీతాల కార్యక్రమం నిర్వహించారు. గాయని పూజారి జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన గాన లహరి పాటల కార్యక్రమంలో సినీ గాయకురాలు చిత్ర పాడిన 111 మధురమైన గీతాలు గాయని పూజారి జ్యోతి పాడి తెలంగాణ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సాధించుకున్నారు.ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ నిర్విరామంగా 111 పాటలను గాయకులతో కలిసి గాయని పూజారి జ్యోతి చిత్ర పాటలను ఆలపించి రికార్డు కైవసం చేసుకున్నారు. 111 పాటల అనంతరం, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ను ఆయా సంస్థల వారు వేదిక పైన వెల్లడించారు.ముఖ్య అతిధులుగా విచ్చేసిన ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్,కల్పవృక్ష నారసింహ స్వామి ఆలయ అర్చకులు కృష్ణ చైతన్య,మణుగూరు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కుర్రీ నాగేశ్వర రావు, భగవాన్ స్వీట్స్ అధినేత శంకర్ రావు, డాక్టర్ విజయ రావు, డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ వరలక్ష్మి సాయిరాం, డాక్టర్ కమలా రాజశేఖర్, ప్రీతం, జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, అజీమ్, రాజా శ్రీనివాస్, కురిచేటి జనార్ధన్, చేతుల మీదుగా గాయని పూజారి జ్యోతి కి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ లు అందచేశారు.12 గంటలపాటు నిర్విరామంగా చిత్ర పాటలను పాడి రికార్డ్ సాధించిన జ్యోతి నీ అభినందిస్తూ, వేదిక మీద మధురమైన గీతాలు పాడిన గాయకులకు మెమెంటో ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ జ్యూరీలు అశోక్ కుమార్, వెంకటాచారి, శ్రీనివాస్,ఆర్గనైజర్ లు పోకల శ్రీనివాస్ వి6 సీనియర్ రిపోర్టర్, అనుమాండ్ల నాగరాజు, పద్మావతి పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో ఆర్ఎంపీ మృతి



**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలం కేంద్రంలో అనుమానాస్పద స్థితిలో ఓ ఆర్ఎంపీ మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. టేకులపల్లి ఎస్ఐ ఏ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. టేకులపల్లి మండల కేంద్రంలోని సినిమాహాల్ బజార్ కు చెందిన యనగంటి రవికాంత్ (36) స్థానికంగా క్లినిక్ నడుపుతూ జీవనం గడుపుతున్నాడు. అదివారం ఇంట్లో నుంచి స్నేహితులు ఫోన్ చేయడంతో బయటికి వెళ్ళి వచ్చాడని, తరువాత తన ఇంట్లో పడుకున్న రవికాంత్ ను తన భార్య మణి రాత్రి 7:80 సమయంలో వెళ్ళి చూడగా నోటి నుండి నురగ వస్తుండగా గమనించిన భార్య తన మామ అర్జున్ రావుకు చెప్పగా అర్జున్ రావు వెళ్ళె సరికి రవికాంత్ కండ్లు తెలవేసి ఉన్నాడు. హాస్పిటల్ కు తీసుకెళ్లే లోపే మరణించాడనీ, రవికాంత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కూడా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారునీ తెలిపారు. మృతుడికి భార్య, పాప కలరు. తండ్రి యనగంటి అర్జున్రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఏ రాజేందర్ తెలిపారు.

### మృతుడి కుటుంబనికి ఆర్థికసాయం అందజేత..



టేకులపల్లి మండల కేంద్రంలోని ఆర్ఎంపీ వైద్యుడు రవికాంత్ కుటుంబానికి టేకులపల్లి ఎస్ఐ ఏ రాజేందర్ రూ 5వేలు, టేకులపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇస్లావత్ రెడ్యానాయక్ రూ 5వేలు ఆర్థికసాయం అందజేసి మృతదేహానికి నివాళులు అర్పించి, కటుంబసభ్యులను పరామర్శించారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి





ఎస్ హెచ్ ఓ తాటిపాముల సురేష్

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – నేటియువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఇల్లందు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తాటిపాముల సురేష్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేషు కుమార్ మూడో వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక సాహితీ డిగ్రీ కళాశాల ఆవరణలో ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ట్రస్మా ఆద్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ గురించి వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభానికి సిఐ సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను కనిపెంచి, అమితంగా ప్రేమించే తల్లి తండ్రులను బాధ పెట్టే పనులను విద్యార్థులు చేయవద్దని చెప్పారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా పెద్ద నేరం అవుతుందని అన్నారు. చెడుకు దూరంగా ఉండాలని, చెడు చూడొద్దు, చెడు మాట్లాడొద్దు, చెడు వినవద్దని జాతిపిత మహాత్మాగాంధీ అన్న మాటలను తూచా తప్పకుండా పాటించాలని విద్యార్థులను కోరారు. మంచి అంశాన్ని తీసుకుని వ్యాస రచన పోటీలను నిర్వహించిన ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను ఈ సందర్భంగా సిఐ సురేష్ అభినందనలు తెలియజేశారు. మంచి కార్యక్రమాలకు పోలీసుశాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తమ విలువైన సమయాన్ని కెటాయించి విద్యార్థులకు మంచి సందేశం ఇచ్చిన సిఐ సురేష్ ను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్మన్, ట్రస్మా రాష్ట్ర నాయకులు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, జవహర్ హైస్కూల్ కరస్పాండెంట్ వెంకటస్వామి, ముకుందాపురం విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ తుమ్మలపల్లి ప్రసాద్, మాంటిస్సోరి హైస్కూల్ చైర్మన్ డాక్టర్ సుధాకర్, మార్గదర్శిని హైస్కూల్ డైరెక్టర్స్ యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ, మాస్టర్ మైండ్స్ హైస్కూల్ కరస్పాండెంట్ సర్వేశ్వరరావు, కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ రాం చందర్, ప్రియదర్శిని హైస్కూల్ కరస్పాండెంట్ వి. మహేందర్, ఎంఆర్ జి హైస్కూల్ కరస్పాండెంట్ ఒంగూరి శ్రీను, స్వాతి స్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్నబియ్యం పంపిణి నిర్ణయం హర్షణీయం

కొత్త రేషన్ కార్డుల జారీ సాహసోపేత నిర్ణయం

ఎన్నికల హామీ మేరకు అన్ని రకాల నిత్యావసరాలు అందించాలి

నియోజకవర్గంలో 4500 కొత్తరేషన్ కార్డులు అందిస్తున్నాం

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు





చుంచుపల్లి/ లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)– ఎన్నికల హామీ మేరకు తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు సన్నం బియ్యం పంపిణి పథకం అమలు చేయడాన్ని హర్షిస్తున్నామని, సన్నబియ్యం నాణ్యతను మరింత పెంచి పెదలు కడుపునిండా తిండి తినేలా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాలకు సంబంధించిన లబ్దిదారులకు వారికి మంజూరైన తెల్ల రేషన్ కార్డులకు సోమవారం వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ ఇప్పటికే చాలా జాప్యం జరిగిందని, కొత్త రేషన్ కార్డుల జారీతో చేతులు దులుపుకుంటే సరిపోదని, తక్షణమే బియ్యం కేటాయింపు జరగాలన్నారు. ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని నిత్యావసరాల పంపిణి చేపట్టాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 8000మంది కుటుంబ సభ్యుల చేర్పింపుతో 4500 కొత్త రేషన్ కార్డులు లబ్దిదారులకు అందిస్తున్నామని, ఇప్పటివరకు పాత రేషన్ కార్డుల్లో 8000 మంది చేర్పింపు జరిగిందని తెలిపారు. కార్డుల ప్రక్రియ నిత్య ప్రక్రియలా కొనసాగేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హులైన ప్రతి పెద్దకుంటుంబాని అందేలా చొరవతీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, చుంచుపల్లి, డిఎస్ఓ రుక్మిణి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్లు రామకృష్ణ, ప్రసాద్, శిరీష, ఎంపిడివోలు శు భాసిని, భారతి, అంకుబాబు, హన్మంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, దస్రు, కుమారి హన్మంతరావు, వాసిరెడ్డి మురళి, దీటి లక్ష్మీపతి, జక్కుల రాములు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, తాళ్ల వెంకటేశ్వర్లు, పొలమూరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, తూము చౌదరి, చింతలపూడి శేఖర్, ధర్మారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలను నిలిపి వేయాలి

పాడైపోయిన రోడ్లను మరమ్మత్తులు చేయాలి..

ఇసుక రీచ్ యజమానులతో లాలూచీ పడుతున్న అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు..

రాస్తారోకో నిర్వహించిన సిపిఎం..





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– ఇసుక లారీలవల్ల ధ్వంసమైన రోడ్లను మరమ్మతులు చేయాలని, అధికార ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు ఇసుక రీచ్ యజమానులతో కుమ్మక్కై భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి అడ్డుకుంటున్నారని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి, నర్సారెడ్డి, కారం పుల్లయ్యలు అన్నారు. ఇసుక లారీల వల్ల ధ్వంసం అవుతున్న రోడ్ల మరమ్మత్తులు చేయాలని, నియోజవర్గంలోని ప్రజాప్రతినిధులు తన పంతా మార్చుకొని భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని, భద్రాచలం బ్రిడ్జి సెంటర్లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ నేపథ్యంలో సిపిఎం నేతలు మాట్లాడారు. భద్రాచలం నియోజకవర్గం లో దుమ్ముగూడెం, చర్ల,వెంకటాపురం మండలాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతల అండ దండలతో నిర్వహిస్తున్న ఇసుకరీచుల కారణంగా నియోజకవర్గంలోని రోడ్లు మొత్తం ధ్వంసం అవుతున్నాయని ఈ సమస్య పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అనేకమార్లు స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదన్నారు. ఇసుక లారీలు వందల సంఖ్యలో ప్రయాణం చేయడం వల్ల రోడ్లపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులు చేయడం కోసం నిధులు కేటాయించి రోడ్లు మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇసుకరీచుల కారణంగా దెబ్బతింటున్న నియోజకవర్గం అభివృద్ధి పట్ల అధికార ప్రతిపక్ష నాయకులు కళ్ళు తెరవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై, వెంకట రామారావు, పి, సంతోష్ కుమార్, డి, సీత లక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,అజయ్ కుమార్, భూపేంద్ర,జ్యోతి, కుసుమ, ఎస్ డి ఫిరోజ్, నకరికంటి నాగరాజు, రాఘవయ్య, కనక శ్రీ, కుంజ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ప్రజా సంక్షేమాన్ని మరిచిన కాంగ్రెస్

గత బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం కరకట్టకు విడుదల చేసిన నిధులు పక్కదారి

20 నెలలుగా కరకట్ట పనులు కొన సాగుతూనే ఉన్నాయి

కరకట్ట పనులు ఎప్పుడుపూర్తిచేసి పట్టణ ప్రజలకు రక్షణ కల్పిస్తారు?

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు..



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గుర్తించిన ప్రజలు కాంగ్రెస్ పై తిరుగుబాటు చేస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగకంతరావు అన్నారు. సోమవారం భద్రాచలంలో జరిగిన పార్టీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. కెసిఆర్ ప్రభుత్వంలో విడుదల చేసిన నిధులు తప్ప,కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచలం అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం ఏమైనా నిధులు ఇచ్చిందా..? అని ఆయన ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాచలం గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నెరవేర్చలేని హామీలు ప్రజలకు ఇచ్చి పోల్లబడ్డ పార్టీ కాంగ్రెస్ అని ఎద్దే వా చేశారు.. కాంగ్రెస్ మాటలు నీటి మీద మూటలని ప్రజలు తెలుసుకున్నారు కనుక ప్రజలు నమ్మే స్థితిలో లేరు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధముగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి ప్రజల ఆశలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని.. గత టిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం కరకట్ట నిర్మాణ పనుల కు విడుదల చేసిన నిధులు పక్క దారి పట్టాయి. కానీ కరకట్ట పనులు మాత్రం పూర్తి కాలేదని,రెడ్డి సత్రం రోడ్లో కరకట్ట రిటైలింగ్ వాలు కూలిపోయి ప్రజలు భయభ్రాంతులకు గురవుతుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకోకోనే స్థితిలో లేదని ఆయన ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 28 నెలల కాలంలో భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు చెప్పాలని, ఆయన డిమాండ్ చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాన్ని ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకోజ్ సునీల్ కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల సీనియర్ నాయకులు పోల్లం జయ ప్రేమ్ కుమార్, అయినాల రామకృష్ణ, సోషల్ మీడియా అధ్యక్షులు ఇ మంది నాగేశ్వరరావు, బాసిబోయిన మోహన్ రావు, దుమ్ముగూడెం మండల నాయకులు రావులపల్లి పృథ్వి, లంక పల్లి విశ్వనాథ్, మహిళా నాయకులు ప్రియాంక, తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

పాల్వంచ సొసైటీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు, కులాలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని పాల్వంచ సొసైటీ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జగన్నాథపురం పంచాయతీ కార్యాలయంలో పిసా గ్రామసభ నిర్వహించారు. జగన్నాథపురం గ్రామంలోని ఏ1 లిక్కర్ షాపు కాల పరిమితి ఆగస్టులో ముగుస్తుండగా 2025–26 సంవత్సరమునకు తిరిగి లిక్కర్ షాప్ ఏర్పాటు చేయుటకు పిసాగ్రామసభ ఏర్పాటు చేసి ఈ నెల 31వ తేదీకి తిరిగి వాయిదా వేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఎక్సైజ్ ఎస్సై సరిత, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి నారాయణ, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు, పెసా కమిటీ సభ్యులు బానోతు కుమార్, ధర్మ సోత్ రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న ధర్మ సోత్ సేవియా, బాబురావు, వెంకటేష్, బిచ్చ, బానోతు బాలాజీ, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పోలీస్ తనిఖీలు



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో అశ్వారావుపేట పట్టణ ఎస్ఐ యయాతి రాజు తన సిబ్బందితో సోమవారం ముమ్మరంగా వాహన తనిఖీ చేపట్టారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పకడ్బందీగా తనిఖీలు ముమ్మరం చేసినట్లు ఆయన తెలియచేశారు.

# CMRF చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

స్థానిక 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీ పుర, సారధి నగర్ లలో CMRF లబ్ధిదారులైన మీర్జా షాయేష్టా జహాన్ కు 60,000/- బానోతులక్ష్మికి 36,000/-, బుంగ వెంకటేష్ యాదవ్ కు 52,500/- , ఆది శ్రీదేవి 37,500/-, కూరపాటి వెంకటేశ్వర్లు 28,000/- CMRF చెక్కులను కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లాల్వారి ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 5 చెక్కులకు కలిపి రూ॥2,14,000/- మంజూరు చేయించడం జరిగిం దని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర CMRF అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, CMRF చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి స్థానిక 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీ పుర, సారధి నగర్ లలో CMRF లబ్ధిదారులైన చుంచు మంజూష మరియు ఆదూరి మేఘన లకు CMRF చెక్కులను కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వారి ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా





వారు మాట్లాడుతూ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులను మంజూరు చేయించడం జరిగిం దని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర CMRF అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, స్థానికులు పాల్గొన్నారు.

# పరిమితి దాటి వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు

## - ఎంపీడీవో అన్నపూర్ణ - ఏఎస్ఐ సత్యనారాయణ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వీఎం బంజర్ రింగ్ సెంటర్ లోని ఆర్టీసీ బస్టాండ్ నిర్వహిస్తున్న షాపుల నిర్వాహకులకు ఎంపీడీవో, పోలీసు వారు హెచ్చరికలు జారీ చేశారు. పరిమితికి మించి షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెనుబల్లి మండలం వియం బంజరు గ్రామ పంచాయతీ పరిధిలో కొత్తగూడెం రోడ్డు నందు తో పాటు తిరువూరు రోడ్డు నందు షాపు యజమానులు రోడ్డుపై వచ్చి వ్యాపారాలు చేస్తున్నారని ఎంపీడీవోకు ఫిర్యాదు అందడంతో సోమవారం బియ్యం మందిరం పోలీసులతో కలిసి పరిశీలించారు. ఎంపీడీవో అన్నపూర్ణ పంచాయతీ సెక్రెటరీ శిరీష ఏఎస్ఐ సత్యనారాయణ, చెన్నారావు తిరిగి షాపు యజమానులకు రోడ్డు మీదకి వ్యాపారాలు చేయవద్దని మేము నిర్ణయించిన పరిస్థితి దాటి ఎవరు వచ్చినా కూడా వారిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో అన్నపూర్ణమ్మ అన్నారు. ఆర్టీసీ బస్టాండు నుండి క్యాంటీన్ నుండి వాటర్ బయటికి వెళ్ళటం లేదని ఎంపీడీవోకి ఫిర్యాదు చేయగా వాటిని కూడా పరిశీలించారు. ఆర్టీసీ షాప్ యజమానులు డ్రైనేజీ ఓపెన్



చేసి శుభ్రం చేయవలసి ఉన్నదని అలాగే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు పూడిక తీత పనులను చేయవలసి ఉన్నది. ఇది ఆర్టీసీ గ్రామపంచాయతీ సంయుక్తంగా చేపట్టవలసి ఉన్నది. దీని దృష్టిలో పెట్టుకొని ఎంపీడీవో సమస్యలకు లేకుండా చూడాలని సెక్రెటరీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమానులు, ఏఎస్ఐ సత్యనారాయణ, చెన్నారావు, ఆర్టీసీ కంట్రోలర్, షాపు యజమానులు వ్యాపార గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

# పోడుపై హక్కు కల్పించి కేసు ఎత్తివేయాలి

## -గ్రీవెన్స్‌లో ప్రజాసంఘాల వినతి పత్రం

..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 28) మండలంలోని మాణిక్యారరాఎర్రబోడు ఊటవాగు ప్లాంటేషన్ పోడుదారులకు హక్కులు కల్పించటంతో పాటు వారిపై ఫారెస్టు అధికారులు పెట్టిన కేసులు ఎత్తివేయాలని గ్రీవెన్స్‌లో అధికారులను కోరారు. సోమవారం సింగరేణి మండల కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌డే వ్యవసాయకార్మిక సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోడుదారులు వినతిపత్రం అందజేశారు. ప్లాంటేషన్ వేయటానికి తమ పోడును ప్రత్యామ్నాయం చూపుతామని తీసుకున్నారని మూడేండ్లు వేచిచూచిన ప్రత్యామ్నాయంగా పోడు ఇవ్వలేదని వినతిలో తెలిపారు. తమ పోడు తామే సాగు చేసుకుంటుండగా సాగుదారులు, ప్రజాసంఘాల నాయకులపై ఫారెస్టు అధికారులు పిర్యాదు చేయగా దానిపై ఎలాంటి విచారణ చేయకుండా కేసు నమోదు చేసినట్లు వినతిలో తెలిపారు. పోడుదారులు పెట్టిన కేసులో ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పోడు సాగే జీవనాధారంగా జీవిస్తున్న పోడుదారులకు



న్యాయం చేయాలనికోరారు. డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన వారిలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, తలారి దేవప్రకాశ్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, అజ్మీర శోభన్‌నాయక్, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, పోడుదారులు కరపటి అరుణ, సీహెచ్.మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన సమాఖ్య అధ్యక్షులుగా సరియం నాగేశ్వరావు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా సరియం నాగేశ్వరరావు ఎన్నికైయ్యారు. తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా ఏడవ మహాసభ ఆదివారం ఖమ్మంలో నిర్వహించారు. ఈ మహాసభలో పెనుబల్లి మండల పరిధిలోని గట్టు గూడెం గ్రామానికి చెందిన నాగేశ్వరావు జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పెనుబల్లి మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ నాగేశ్వరరావు, నాయకులు పొదిల భాస్కర్, సిపిఐ పెనుబల్లి మండల సమితి అభినందనలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన పెనుబల్లి నుండి నాగేశ్వరరావు గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షునిగా ఎన్నికవ్వడం అభినందనీయం అన్నారు.అదే విధంగా అనేక సంవత్సరాలుగా పోడు ఉద్యమ కేంద్రం గట్టు గూడెం నుండి స్థానిక గిరిజనులతో సిపిఐ ,గిరిజన సమాఖ్యతో కలిసి అనేక ఉద్యమాలు నడిపి భూములకు హక్కులు సాధించడం ద్వారా వందలాది ఎకరాలు పంచిపెట్టిందని తెలిపారు. అలాంటి గ్రామం నుండి నాగేశ్వరావు జిల్లా బాధ్యతల్లోకి వెళ్లడం అభినందనీయమని అదే విధంగా స్థానిక గిరి జనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు గిరిజన సమాఖ్య నిర్మిస్తుందని తెలిపారు. అదే విధంగా లింగగూడెం గట్టు గూడెం సిపిఐ గ్రామ శాఖలు నాగేశ్వరరావుకు అభినందనలు తెలిపాయి.

# ఆంధ్రప్రభ జర్నలిస్ట్ ఖాదర్ బాబాకు తుమ్మల యుగంధర్ పరామర్శ.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఖాదర్ బాబా మాతృమూర్తి వలి యాన్ బి(97) ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగందర్ సోమవారం పట్టణంలోని రాజీవ్ నగర్ లో గల ఖాదర్ బాబా నివాసానికి చేరుకుని వలి యాన్ బీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్ళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. తుమ్మల వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, ప్రైవేట్ విద్యాసంస్థల జిల్లా నాయకులు నాయుడు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు షైబుద్ధిన్, కందుల గురవయ్య, ప్రింట్ మీడియా డివిజన్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ శ్రీకాంత్, లింగగిరి రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పింగుల సామ్యూల్, షరీఫ్, దేవగిరి అక్కిరెడ్డి,చింతల వెంకటరెడ్డి, ఆంగోతు రామారావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయ సంఘం నాయకులు రియాజుద్దీన్, ఉద్యోగ సంఘం నాయకులు షాకీర్, ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు నూతన సబ్ కలెక్టర్ గా అజయ్ బాధ్యతలు స్వీకరణ

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్**



**జూలై 28 :**
కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్గా అజయ్ యాదవ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు 2023 బ్యాచ్కు చెందిన అజయ్ యాదవ్ ను తెలంగాణ రాష్ట్ర సర్కార్ అజయ్ యాదవ్ను కల్లూరు సబ్ కలెక్టర్గా నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది ప్రస్తుతం కల్లూరు డివిజనల్ అధికారిగా విధులను నిర్వర్తిస్తున్న రాజేంద్ర గౌడ్ కు స్థాన చలనం కలిగింది ఈ సందర్భంగా నూతన సబ్ కలెక్టర్కు కార్యాలయ సిబ్బంది అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా కాపా మురళీకృష్ణ పుట్టిన రోజు వేడుకలు

## -ఉచితకంటి ఆపరేషన్లు సేవ కార్యక్రమాలు

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**

వైరాలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు వేద పాఠశాలలో వేద పండితులు మంత్ర ఉచ్చారణతో ఆశీర్వదించారు సందర్భంగా వైరాలోని బీసీ కాలనీలో రెండో వార్డులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 45 మంది పిల్లలకు స్కూల్ బ్యాగులను మురళీ కృష్ణ మరియు లయన్స్ సభ్యులు అందించారు ఈ సందర్భంగా మురళి కృష్ణ మాట్లాడుతూ సమాజ సేవలోనే సంతృప్తి ఆత్మసంతృప్తి కలుగు తుందని తద్వారా నిరుపేదల ఆదుకునే భాగ్యం కూడా కలుగుతుందని అన్నారు ప్రతి విద్యార్థి చదువులో రాణించాలని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం జిల్లా కమిటీ సభ్యులు నూకల శ్రీనివాసరావు వాణిశ్రీ దంపతులు పుట్టినరోజు పురస్కరించుకొని పట్టు వస్త్రాల అందించి మురళీకృష్ణ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి సాలువాతో ఘనంగా సన్మానించారు లయన్స్ కంటి హాస్పిటల్ లో 25 మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి టిఫిన్లు బ్రెడ్స్ అందించారు కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు డిస్టిక్ విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్స్ చింతలపూడి వెంకటేశ్వరరావు



తోటకూర శ్రీకాంత్ క్లబ్బు మహిళా కోఆర్డినేట్ మాదినేని సునీత జిల్లా మహిళా సెలబ్రేషన్ కోఆర్డినేటర్ ఉంద్రు వరలక్ష్మి గ్రేట్ విజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ జాల మహాలక్ష్మి లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు జాల పుల్లారావు సెక్రెటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారులు ఉయ్యూరు రామకృష్ణ గద్దె నీరజ గాట్ సభ్యులు కన్యదారి అనుమాయమ్మ లయన్స్ సభ్యులు నూకల ప్రసాద్ రావు కొల్లా రాంబాబు ఏపూరి రాజారావు కట్ల సురేష్ మరికంటి రాంగోపాల్ అబ్బూరి రమేష్ చింతోజు సీత పులికృష్ణార్జునరావు తిరుపతి శ్రీనివాసరావు మాదినేని దుర్గాప్రసాద్ నల్లమోతు లక్ష్మీనారాయణ వీరారెడ్డి మరియు ఓర్సు శ్రీనివాసరావు పూర్ణకంటి రామారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఏదునూరి శ్రీనివాసరావు బి ఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు మద్దెల రవి అప్పల సురేష్ పోశం శ్యామ్ జర్నలిస్టులు లయన్స్ ఐ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడి పంటలకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మండల పరిధిలో బేతుపల్లి లిఫ్ట్ వద్ద ఎన్టీఆర్ కెనాల్ ద్వారా రైతులు పండించే పంట పొలాలకు నీటిని వేంసూరు మండలంలోని 59 చెరువులకు నీటి విడుదల చేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ కెనాల్ ద్వారా వేంసూరు మండలంలో 59 చేరువులకు నీటి అనుసంధానం అని ఎన్టీఆర్ కెనాల్ నీటి ద్వారా సత్తుపల్లి,వెంసూర్ మండలంలోని రైతన్నల పాడిపంటలకు నీరు పుష్కలంగా అందుతుందని సీతారామ ప్రాజెక్టు ద్వారా , ఎన్టీఆర్ కెనాల్ ద్వారా సత్తుపల్లి నియోజకవర్గం లోని పాడిపంటలకు నీరు సమయానికి రైతన్నలకు అందుతుందని అన్నారు.కేనాల్ వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ మర మ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని, అందుకు సంబంధించిన టువంటి ఎస్టిమేషన్ మరియు పనులను ప్రారంభించాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించి రైతు పాడిపంటల మట్టి రోడ్డు మార్గమును పరిశీలించినారు. ఇతరుణంలో ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఏం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నాం ావు, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, చల్లగుల్ల కృష్ణారావు, కమల్ పాషా, సత్తుపల్లి మండలం కిసాన్ అధ్యక్షులు కంచర్ల రమేష్, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, పింగులు సామ్యూల్ ,సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్, సత్తుపల్లి మండ లం, పట్ట ణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాకర్లపల్లి ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల సమరానికి సిద్ధం

## -సిపిఐ జిల్లా కార్యదర్శి:దండి

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** త్వరలో నిర్వహించబోవు స్థానిక ఎన్నికల పోరుకు సిపిఐ పార్టీ శ్రేణులు సిద్ధంగా వుండాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేశ్ పిలుపునిచ్చారు. సోమవారం కొణిజర్ల మండల కేంద్రంలో గల “దొండపాటి వెంకయ్య భవన్ “ లో సీనియర్ నాయకులు వెంపటి పరశురాములు అధ్యక్షతన సిపిఐ మండల సమితి విస్తృత స్థాయి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్యాతిదలుగా దండి సురేష్ పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తీసుకునే నిర్ణయాలు ఆ పై పోటీ చేసేవారి గెలుపుకోసం కృషి చేయటం పలు అంశాలపై వివరించారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులు అహర్నిశలు కష్టపడాలని,సంసిద్ధంగా వుండాలని అన్నారు. ఈ రాష్ట్రంలో కమ్యూనిస్టు ల పని అయిపోయిందని,పార్టీ ఉనికిని కాపడుకుంటున్నారని హెద్దేవ చేసే వారు అధికారం లేకపోతే వుండలేని మీరు మాపార్టీని ఒక్కసారి ఆలోచన చేయండి గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓటు శాతాన్ని ఫలితాలే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహద పడ్డాయని అదే నిదర్శనమని,కాంగ్రెస్ పార్టీ ని గద్దె ఎక్కించటంలో సిపిఐ ఘననీయమైన పాత్ర పోషించిదని గుర్తు చేశారు. అదే సందర్భంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైతే అ పార్టీలను ఎండగడతామని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను




అమలు చేయకుండా ప్రభు త్వం తాత్సారం చేస్తోందని,ఇందిరమ్మ ఇళ్లు మంజూరులో పేదలను విస్మరిస్తే సహించబోమని హెచ్చరించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జ మ్ముల జితేంద్రరెడ్డి,మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రైతు బంధు , రైతు ఋణ మాఫీ అరకొరగా చేసి రైతులను మోసం చేసారని రెండు లక్షల పైన ఉన్న వారు పై మొత్తాన్ని చెల్లిస్తే రుణమాఫీ చేస్తాన్న ఆశతో అప్పుచేసి మరి బ్యాంకులో జామచేసిన రుణమాఫీ చేయక పోవడం బాధాకరమని ఈ విధంగా మోసం చేయడం ప్రభుత్వానికి తగదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ పొందిన తరువాత వారికి ఇవ్వాల్సిన డబ్బులు కూడ ఇవ్వలేక పోతున్నారని , ఉద్యోగులు దాచుకొన్న నగ దును కూడ వారి అవసరాలకు ఇవ్వకపొవటంతొ ఆర్థికంగా పలు ఇబ్బ ందులు పడుతున్నారని ఆవేదన చెందారు. ఈ సమావేశంలో జిల్లా కార్య వర్గ సభ్యులు ఎర్రా బాబు,దొండపాటి రమేష్ , సహాయ కార్యదర్శులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు,స్వర్ణ రమేష్, పాపగంటి సుదర్శన్ ,మణిగ కోటేశ్వరరావు,వేములకొండ రమేష్,గుణగంటి సరొజని పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల జాబితా నుండి అనర్హులను తొలగించాలి

## -కలెక్టర్ కార్యాలయం లో ఫిర్యాదు చేసిన ఖమ్మంపాడు దెందుకూరు గ్రామస్తులు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



మధిర మండలంలో ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అర్హులను మినహాయించి అనర్హులకు ఇల్లు కేటాయించడంపై ఆగ్రహించిన గ్రామస్తులు అనర్హులకు ఇచ్చిన ఇళ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంపాడు దెందుకూరు గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గుడ్డిగా వ్యవహరిస్తుందని. లబ్ధిదారులను విస్మరించి ధనవంతులకు పక్కా ఇల్లు ఉన్నవారికి నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పరిపాలనలో అధికారులు నామమాత్రంగా తయారయ్యారని అన్నారు. అధికారులు పారదర్శకంగా పనిచేసే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. అన్ని విధాల విచారణ జరిపి ఇల్లు మంజూరు చేయాల్సిన ప్రభుత్వం. ఇందిరమ్మ కమిటీల పేరుతో అవినీతికి పాల్పడుతున్న నాయకుల చేతిలో ఎంపిక పెట్టి ఏమీ తెలియనట్టు అనర్హులుంటే తెలియజేయుండని మాట్లాడడం ఏంటని నిలదీశారు. ఇందిరమ్మ కమిటీల ఎంపిక వల్ల అర్హులకు మొండి చేయి మిగిలిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాడు గ్రామ సిపిఎం నాయకులు బాజినేని వెంకట నరసయ్య అంగడాల అమరయ్య పడిత్యాలాలు వైకుంటపు వెంకటేశ్వరరావు ఎలిజాల గోపి తేజవత్ వజ్రమ్మ దొండపాటి గోపి మరియు ఇతరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా బాబురావు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



టియుడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా మోటపోతుల బాబురావుని ఎన్నుకున్నారు. వైరా అయ్యప్ప స్వామి సమీపంలో గల శబరి గార్డెన్ లో టీయూ డబ్ల్యూజే ఐజేయు జిల్లా నాలుగో మహాసభ ఈనెల 24న జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం టియు డబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యునిగా కొనసాగుతున్న ఆంధ్రప్రభ కొనిజర్ల మండలం రిపోర్టర్ గా చేస్తున్న మోటపోతుల బాబురావుని జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమిస్తూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తాను గత 23 సంవత్సరాలుగా పత్రిక రంగంలో పని చేస్తూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం బలోపేతం లో తమదైన పాత్ర పోషించి సంఘం కార్యక్రమాలలో చురుకుగా పనిచేస్తూ అందరికీ విధేయుడుగా సంగం కోసం కృషి చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న విలేకరుల పరిచయాలతో సభ్యతాలు నమోదు చేయించటంలో ఎంతో కృషి చేశారని అంతే కాకుండా మహాసభ కార్యక్రమం లో తమదైన పాత్ర పోషించి కన్వీనర్ వ్యవహరించి సభ విజయవంతం చేయటంలో తన కృషి ఉందన్నారు. సంఘం యొక్క రాష్ట్ర జిల్లా నాయకత్వం యొక్కసహాయ సహకారాలతతో ఉపాధ్యక్షుడిగా అవకాశం రావడం తమకెంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. తమపై నమ్మకంతో ఇంతటి అవకాశాన్ని కల్పించినటువంటి అధినాయకత్వానికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని తెలిపారు. రానున్న కాలంలో సంఘం బలోపేతానికి మరింత కృషి చేస్తానని తమపై నమ్మకంతో ఎంతటి అవకాశాన్ని ఇచ్చినటువంటి రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, టి యు డబ్లూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ వెంకట్రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు లకు నా ధన్యవాదాలు తెలిపారు.

# ఖమ్మం జిల్లాలో ఎరువులు, యూరియా కొరత లేదు.. రైతులకు సరిపడే నిల్వలు ఉన్నాయి..

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ఎరువుల సంబంధ ఫిర్యాదులపై టోల్ ఫ్రీ నెం.1077 లకు కాల్ చేయాలి,-యూరియా అక్రమ రవాణా జరగకుండా అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు చేపట్టాం, -సింగరేణి మండలం కారేపల్లి సహకార పరపతి సంఘం ఎరువుల విక్రయ కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో కావాల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నట్లు, ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు.సింగరేణి మండలం, కారేపల్లి లోని విశాల సహకార పరపతి సంఘం ఫెర్టిలైజర్స్ సేల్ పాయింట్ కేంద్రంను జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల విక్రయాలకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు యూరియా ఇస్తున్నారో పరిశీలించి వారి భూమి వివరములను లెక్క చూశారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం, అధికారులు రైతుల పక్షంగా పనిచేస్తాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం పంట వేసిన రైతులకి పంట కు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయవలెనని అధికారులను ఆదేశించారు. ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణి చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడా ఎరువులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, యూరియాకు ఎటువంటి కొరత లేదని, రైతులు అనవసర ఆందోళన చెందవద్దని తెలిపారు. ఆగస్టులో కూడా మనకి యూరియా సరఫరా ఉంటుందని, కాబట్టి రైతులు కావాలసిన దానికంటే ఎక్కువగా యూరియాని ప్రస్తుతం కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాకి కావల్సిన యూరియాను డిప్యూటీ సీఎం, మంత్రులు, అధికార యంత్రాంగం, ఎప్పటికప్పుడు రాష్ట్ర స్థాయిలో మాట్లాడి సరఫరా చేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎరువుల లభ్యత ప్రతిరోజు ట్రాక్ చేస్తున్నామని, ప్రస్తుతం 3 వేల మెట్రిక్ టన్నుల పైగా యూరియా అందుబాటులో ఉందని, మరో 2500 మెట్రిక్ టన్నుల యూరియా రెండు రోజులలో జిల్లాకు చేరుకుంటుందని, ఆగస్టు వరకు అవసరాలకు యూరియా సరిపోతుందని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు నెల అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అదనపు యూరియా అలాట్మెంట్ చేయాలని ప్రభుత్వం ను



కోరామని తెలిపారు. ప్రతి సేల్ ఆన్ లైన్ ద్వారా జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద పటిష్టమైన బందోబస్తు, ఎరువులు ప్రక్కదోవ కాకుండా గట్టిగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని వివరించారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత ఉన్నట్లు గమనిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. కలెక్టరేట్ లో రైతుల సౌకర్యార్థం ఎరువుల ఫిర్యాదు టోల్ ఫ్రీ నెం. 1077 కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి తహసీల్దారు రమేశ్, యంపిడివో రాజేందర్, వ్యవసాయ అధికారులు ఉన్నారు.




# పాఠశాల పరిసరాల పరిశుభ్రత బాధ్యత ఉపాధ్యాయులదే..

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, -మంచి చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుంది...**
**-పాఠశాలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చూడాలి**
**-విద్యార్థుల విద్య అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి**
**-సింగరేణి మండలం కారేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు బాధ్యతతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం సింగరేణి మండలం కారేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ స్కూల్ పరిసరాలు, పిల్లల టాయిలెట్స్, గ్రౌండ్, స్టోర్ రూమ్స్, సైన్స్ ల్యాబ్ పరిశీలించి, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా భోధన ప్రకియను పరిశీలించారు. పాఠశాలలో ఆరవ తరగతి, 8వ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయులు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించారు. ముందుగా పాఠశాల తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. రెండు జతల స్కూల్ యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్స్ బుక్స్ అన్ని అందించారా, విద్య బోధన ఎలా ఉంది, రోజు మంచి మధ్యాహ్న భోజనం పెడుతున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీషు పాఠం చదివించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, విద్యార్థుల విషయావగాహన పరీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందించామని తెలిపారు.



విద్యార్థులు తప్పకుండా రోజు యూనిఫామ్ ధరించాలని అన్నారు పాఠశాలలో చెత్తచెదారం లేకుండా, మన ఇంటిలాగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని అన్నారు. స్కూల్ లో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చూడాలని, విద్యార్థుల విద్య పట్ల నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్, పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనం వంటను, డైనింగ్ రూంను పరిశీలించారు. విద్యార్థులకు మోనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీసారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి మండల తహసీల్దారు రమేశ్, యంపిడివో రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యాంప్రసాద్, టీచర్లు తదితరులు ఉన్నారు.



# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మేయర్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



స్థానిక 51,52 మరియు 58 డివిజన్ల నందు లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సి ఎమ్ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది... ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ నేడు లబ్ధిదారులకు సరైన టైమ్ లో చెక్కులు అందచేసే మంత్రి మన వ్యవసాయ మంత్రి వర్యులు మన తుమ్మల నాగేశ్వరరావు ని వారి హాయంలో లబ్ధిదారులకు సరైన టైమ్ లో చెక్కులు అందజేస్తున్నందుకు ఆనందముగా వున్నదని చెక్కులు అందుకున్న వారందరి తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియచేసారు.. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ ఫాతిమా జోహార్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, బీరెడ్డి రమేష్, కాసిన్ని శ్రీనివాసరావు, నాంపల్లి శంకరయ్య, బేబీ, బత్తుల శ్రీను, చెరుకూరి ఉష, గడ్డం వెంకటయ్య మరియు మార్కాపురం జ్యోతి, రావెళ్ళ మౌనిక మరియు కోనా లక్ష్మీక తదితరులు పాల్గొన్నారు.. అనంతరం ఇటీవల కాలంలో బైపాస్ సర్జరీ చేపించుకున్న మల్లేపల్లి సింహా రెడ్డి మరియు స్థానిక డివిజన్ నందు ఈ మధ్య కాలంలో మరణించిన జవ్వాజి వీరమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుమారుడు శ్రీనివాసరావుని పలకరించిన మేయర్, డిప్యూటీ మేయర్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు..

# ట్రాఫిక్ సమస్యలు స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే మట్ట మట్టా .

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:.**



స్థానిక సత్తుపల్లి బస్టాండ్ ఇన్ గేట్ నుండి ట్రాఫిక్ సిగ్నల్ వరకు గల ట్రాఫిక్ ఇబ్బందులను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్వయంగా పరిశీలించి, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ కమీషనర్ తో వెంటనే మాట్లాడి సిగ్నల్స్ లేక ట్రాఫిక్ జాం ఎక్కువగా అవ్వడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తరుణంలోవాహన ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు, తక్షణ చర్యలు చేపట్టాలి అని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, గాదే చెన్నారావు ,చల్లగుల నరసింహారావు ,చల్లగుల్ల కృష్ణారావు, కమల్ పాషా ,పింగుల సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 29 జూలై 2025

# ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

## -పీహెచ్సీ వైద్యాధికారి ప్రియాంక




**అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)-**
గురుకులంలో నివసిస్తున్న విద్యార్థులు ప్రతి ఒక్కరూ విధిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియంక సూచించారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో సోమవారం ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో వైద్యాధికారి ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. గురుకుల పరిసరాలను, వంటగది, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు హ్యాండ్ వాష్, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవ దంతో పాటు విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటిం చడం వల్ల ఎలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గురుకులం సమీప ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటం వలన దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపల్ షేక్ బురాన్, వైద్య సిబ్బంది ప్రకాష్ రావు, కోటేశ్వరరావు, దుర్గ భవాని, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.



# విజయలో ఏఐ టూల్స్ ద్వారా రియల్ టైం ప్రాజెక్ట్స్



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
మండల పరిధిలోని తనికెళ్ళ సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాల లో జెన్ ఏ ఐ ట్యూల్స్ ఉపయోగించి పలు రకాల రియల్ టైం ప్రాజెక్ట్స్ చేసారు. కళాశాల మైస్పార్క్ అకాడమీతో ఒప్ప ందం చేసుకొని గత నెల రోజుల నుండి బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు ఏఐ మరి యు ఎన్ఏఐ కోర్సు మీద ట్రెనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలోనే ట్రెనింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సోమవారం కళాశాలలో పలు సాంకేతిక ప్రాజెక్టుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవుని మనుగడ లో విద్యార్థులకు సామాన్య ప్రజలకు ఉపయోగపడే ఏడు రకాల రియల్ టైమ్స్ ప్రాజెక్ట్ ఉపయోగించుకొని అందరు సాంకేతికంగా ఎదగలన్నారు. ఈ దిగువ 1ట్రావియో ట్రావెల్స్ మేనేజ్మెంట్ సిస్టం 2కెరీర్ గురు కెరీర్ గైడెన్స్3 టాస్క్ బడ్డీ టైం మేనేజ్మెంట్ 4 జన్వి లెర్నింగ్ మేనేజ్మెంట్5 స్టడీ ఐక్యూ లెర్నింగ్ మిక్స్ఈజీ 6 నేక్స్టకోరా విజన్-కెరీర్ కోచ్ 7విజీ టైం మేనేజ్మెంట్ సిస్టం లాంటి ఈ అప్లికేషన్ మీద ప్రజెంటేషన్ చేయడం జరిగింది. కార్యక్రమంలో హర్ష సింగ్ సిటిఓ స్పీడ్ ల్యాబ్స్ మరియు శ్రీ మతి ఫాతిమా ప్రాజెక్ట్ కి జడ్జిగా వ్యవహ రించారు. ఈ సందర్భంగా హర్ష సింగ్ మాట్లాడుతూ విద్యార్థులకు టాప్ ఎం ఎన్ సి లో ఉద్యోగ అవకాశాలు కొనేందుకు ఎక్కువగా ఈ యొక్క కార్యక్రమంలో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. మై స్పార్క్ అకాడమీ సీఈవో శ్రీ కవిత ఎర్ర ప్రాజెక్టులు చేసే విద్యార్థులకు ఎంత గానో దోహదపడి పలు సూచనలు చేశారు. అనంతరం కళాశాల చైర్మన్ పారుపల్లి ఉష కిరణ్ మాట్లాడుతూ నిజజీవితంలో విద్యార్థులకు,సామాన్య ప్రజలకు ఉపయోగపడే యాప్స్ చేయడం చాలా అభినందనీయమని కొనియాడుతూ ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ పారుపల్లి విజయలక్ష్మి ప్రిన్సిపాల్ డా క్టర్ వి చిన్నయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనూష తరుణం,డాక్టర్ శ్రీనివాసరావు,ఏఓ డాక్టర్ ఫరీద్ బాబా వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# కళలను క్రీడలను ప్రోత్సహిస్తా ఆడిటోరియానికి కృషి చేస్తా

## -ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్




**వైరా సూర్య మేజర్ న్యూస్:-**
వైరా స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ప్రారంభోత్సవం వేడుకలు జ్యోతి ప్రజ్వలన వైరా స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ను వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ప్రారంభించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కళలను క్రీడలను ప్రోత్సహిస్తానని ఆడిటోరియం కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు కళలను స్పోర్ట్స్ ప్రోత్సహించేందుకు వైరా కళాకారులు ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు వైరా స్పోర్ట్స్ కల్చర్ అసోసియేషన్ అధ్యక్షులు కట్ల కృష్ణార్జునరావ్ ఉపాధ్యక్షులు నూతిసత్యనారాయణ మరియు కార్యవర్గ సభ్యులు కమిటీ సహకారంతో ఈ అసోసియేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తపరిచారు అనంతరం భగవద్గీత పోటీల్లో బంగారు పతకం గెలుచు కున్న మహిళలను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు రాష్ట్ర హస్తకళ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మధిర మాజీ శాసనసభ్యులు కొండపల్లి కోటేశ్వరరావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నాగ బత్తినిరవి బుర్ర రాజశేఖర్ డాక్టర్ కాపమురళీకృష్ణ ధూళిపాల నాగేశ్వరావు కాప మురళీకృష్ణ బొంతు రాంబాబు దేవేందర్ పారుపల్లి కృష్ణారావు ముల్లపాటి సీతారాములు ఊరుకొండ వెంకటేశ్వరరావు వరదరాజు షేక్ పాషా దాసరాజు కుటుంబరావు డివిఎస్ నారాయణ చెరుకుపల్లి వెంకటేశ్వరరావు తలపరెడ్డి గోపాల్ కృష్ణారెడ్డిఅసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు కళాకారులు ప్రదర్శనలు అనంతరం సీనియర్ కళాకారు లకు చిన్నా రులు, కరాటే విన్యాసాలు, నిత్య ప్రదర్శనలు ప్రేక్షకులు హృదయాలను రన్యంపు చేశాయి ఖమ్మం ప్రజా గాయకులు మధురమైన పాటలు సంగీతం ఆలపించారు హృదయాలను ఆకర్షించు కున్నారు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు సహాయ కార్యదర్శి వరదరాజు కుటుంబరావు ట్రెజర్ షేక్ బాషా కార్యదర్శి లు సభ్యులు కోరుకొండ వెంకటేశ్వరరావు చెరుకుపల్లి వెంకటేశ్వరరావు తలుపుల రెడ్డి గోపాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు





# పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డీఎల్పీఓ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
అన్నపురెడ్డిపల్లి పంచాయతీ, కార్యాల యాన్ని సోమవారం డిఎల్పిఓ ప్రభాకర రావు సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు గురించి కార్యదర్శి షేక్ మదర్ పాషా ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృశ్య గ్రామాల్లో పారిశుధ్యం లోపిం చకుండా చూసుకోవాలని, మండలానికి త్వరలో రాష్ట్ర తనిఖీ బృందం వస్తారని, సంబంధించిన అన్ని రికార్డులను అందుబాటులో ఉంచుకో వాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములును సన్మానించిన బీసీ ఐక్యవేదిక



**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)-**
స్థానిక ఎన్నికల్లో బీసీ లకు అండగా నిలవాల్సిన భాధ్యత అందరిపై ఉందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. సుజాతనగర్ లోని వారి స్వగృహంలో హ కలసిన బీసీ ఐక్యవేదిక బీసీ జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య ఆధ్వర్యంలో బీసీ నాయకులు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నియమితులవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు నాగా సీతారాములును శాలువాతో సత్కరించి, పూల బొకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల గెలుపుకు అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య, బీసీ జిల్లా అధ్యక్షులు పిపి ప్రసాద్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొడగాని శ్రీనివాస్ యాదవ్,బీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొదురుపాక మీనాక్షి, కొత్తగూడెం పట్టణ సెక్రటరీ మహంకాళి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గారావు మాతృమూర్తి దశదినకర్మలలో పాల్గొన్న కాపు సీతాలక్ష్మి







**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-**
కొత్తగూడెం ప్రముఖ న్యాయవాది ఎల్వీ దుర్గారావు మాతృమూర్తి ఎల్వీ సుబ్బుమ్మ దశదినకర్మలకు భద్రాచలం గోదావరి ఇన్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి హాజరై ఎల్వీ సుబ్బుమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఎల్ వి ఆర్ రాంప్రసాద్, సృజన, షణ్ముఖ సాయి, నాగరాజు, పూర్ణచందర్, నవనీత్, అమన్, సిద్దు పాల్గొన్నారు.

# సరస్వతీ నిలయం అసాంఘిక శక్తుల అడ్డా..

-యంత్రాంగం ఆలనాపాలన కరువైన బాజుమల్లాయిగూడెం, చీమలపాడు హైస్కూల్
-తాగుబోతుల తానా తందానా,-అల్లరి మూకల ఇష్టారాజ్యం
-ఐదెకరాల మైదానానికి ప్రహరీ గోడ కరువు40 ఏళ్ల సమున్నత చరిత్ర ఉన్నా అనాధగా మారిన విద్యాలయం
-అసిస్టెంట్ కలెక్టర్‌కు ప్రధానోపాధ్యాయుల విజ్ఞప్తి బుట్టదాఖలు ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 27) సింగరేణి మండలంలోని బాజీ మల్లయ్య గూడెం చీమలపాడు గ్రామాలకు అది ఒక సరస్వతి నిలయం..40 ఏళ్లుగా నిరంతరాయంగా పిల్లల విద్యాభ్యాసానికి ఆలంబనగా మారిందా విద్యాలయం.. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం బాజుమల్లాయిగూడెం-చీమల్ పహాడ్ గ్రామాల మధ్య కొలువు దీరింది హైస్కూల్.. ప్రస్తుతం 40వ వార్షికోత్సవం పూర్తి చేసుకుంటున్న ఈ విద్యాలయం ప్రస్తుతం అల్లరి మూకలు, అసాంఘిక శక్తులకు ఆలవాలమైంది. రెండు గ్రామాలకు బయట ఉండటంతో.. ఆ స్కూల్ ఆలనా పాలన చూసే వారు లేక.. అసాంఘిక శక్తులు, తాగుబోతులకు అడ్డాగానూ.. అల్లరి మూకలకు ఇష్టారాజ్యంగా.. వారు ఆడింది ఆటగా పాడింది పాటగా ఉంది. ప్రతి రోజూ చీకటి పడితే చాలు తాగుబోతులు స్కూల్ ఆవరణలో తిష్ట వేసి మద్యం సేవించడం నిత్యకృత్యమైంది. పాఠశాల నడుస్తున్నప్పుడు కూడా కుర్రకారు మోటారు సైకిళ్లపై స్కూల్ తరగతి గదుల వెనుక ఆవరణలోకి దూసుకెళ్లి.. సెల్ ఫోన్లలో సినీ గేయాలు పెద్దగా శబ్దం పెట్టి డ్యాన్సులు వేస్తూ అల్లరి చేయడం రివాజైంది.దీంతో పిల్లలు,ప్రత్యేకించి బాలికలు భయపడుతున్నారు.కానీ,అలా అల్లరి చేస్తున్న మూకలను,రోజూ ఆవరణలోనే తాగి తందనాలాడే తాగుబోతులను కట్టడి చేసే వారే లేరు. ప్రతి రోజూ ఉపాధ్యాయులు రాగానే ఆవరణలో మద్యం బాటిళ్లు ఏరి, చెత్తలో పడేశా..హర్రీబర్రీగా ప్రార్థన చేసి, తరగతుల నిర్వహణకు ఉపక్రమించడం వారి రోజువారీ డ్యూటీలో భాగంగా మారింది. ఐదెకరాల మైదానం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం కూడా ఈ దుస్థితికి ప్రధాన కారణం.ఇటీవల గ్రామానికొచ్చిన రిటైర్డు టీచర్లు స్కూల్ దయనీయ పరిస్థితి చూసి తల్లడిల్లిపోయారు. హైస్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులకోసం గతేడాది జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమర్పించిన వినతి పత్రం బుట్టదాఖలైంది.ఈ హైస్కూల్‌కో చరిత్రఇప్పుడంటే విద్యాభ్యాసం పట్ల ప్రతి ఒక్కరిలో అవగాహన ఉండటం కాస్త ఊరట. కానీ..1970, 80వ దశకాల్లో విద్యా రంగ వసతులు అంతంతే.. మండల కేంద్రమైన సింగరేణి లో 1980వ దశకం ప్రారంభంలో జూనియర్ కాలేజీ వచ్చే వరకూ ఖమ్మం,ఇల్లందు ,కొత్తగూడెం పట్టణాలే ఉన్నత విద్యాభ్యాసానికి నెలవులు.ఆయా పట్టణాల్లోని సంక్షేమ హాస్టళ్లలో సీటు సంపాదించుకుంటేనే విద్యాభ్యాసం తెలికయ్యేది.ఆ హాస్టళ్లలో ఉడికీ ఉడకని అన్నం. లాంటి నీళ్లతోనే భోజనంతినాలి. ఈ కష్టాలన్నీ చూసిన గ్రామ పెద్దలు పోతుల నారాయణ తదితరులు బాజుమల్లాయిగూడెం ప్రాథమిక పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేశారు. 1983లో అప్పటి పేరెంట్స్ కమిటీ చైర్మన్ మాళోత్ తావిర్యా, సభ్యులు బస్వా లక్ష్మీనారాయణ, నాటి యూపీఎస్ హెచ్ఎం కె.వెంకటేశ్వర్లు కలిసి జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి రాష్ట్ర సచివాలయానికి చెప్పులరిగేలా తిరిగి అప్‌గ్రేడ్ చేయించిన ఈ హైస్కూల్ ప్రస్తుతం 12 గ్రామాల పిల్లలకు ఆలంబనగా మారింది.విద్యావేత్తల నుంచి ఎన్నారైల వరకూ.. ఇలా అష్టకష్టాలు పడి తెచ్చుకున్న హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేసిన వందల మంది విద్యార్థులు విద్యావేత్తలు,పారిశ్రామికవేత్తలు, ఇంజినీర్లు, డాక్టర్లు,ప్రభుత్వ టీచర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఎంబీఏలు, సీఏలు, పోలీసు ఆఫీసర్లైతే. మరికొందరు సామాజిక కార్యకర్తలయ్యారు. మరి కొంత మంది ఉన్నత విద్య కోసం విదేశాలకెళ్లి అక్కడే స్థిర పడ్డారు కూడా. వీరంతా ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు పునాది ఈ హైస్కూల్ అంటే అతిశయోక్తి కాదు.ఇలా ఇంటిగ్రేటెడ్ కాన్సెప్ట్ స్కూల్‌కు అనుకూలంఈ హైస్కూల్ ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని రెండోవది. దీనికి సింగరేణితోపాటు కామేపల్లి మండలం, ఏన్కూర్, జూలూరుపాడు మండలాల్లోని కొన్ని గ్రామాలు.. కొత్తగూడెం-భద్రాద్రి జిల్లా టేకులపల్లి తదితర మండలాలు సమీపంలోనే ఉన్నాయి. ఈ మండలాల వాసుల్లో అత్యధికులు సొంత భూమి లేని వ్యవసాయ కార్మికులు, రోజువారీ కార్మికులుగా జీవనం సాగిస్తున్న వారే. తెలంగాణలో 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేత రేవంత్ రెడ్డి సర్కారు.. ప్రైవేటుకు పోటీగా ప్రభుత్వ విద్యనందించేందుకు ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో సకల వసతులతో ఇంటిగ్రేటెడ్ కాన్సెప్ట్ స్కూల్ ప్రారంభిస్తోంది. వైరా సెగ్మెంట్ పరిధిలోకి వచ్చే ఈ హైస్కూల్‌ను ఇంటిగ్రేటెడ్ స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి అన్ని రకాల అనుకూల పరిస్థితులున్నాయి.అవసరమైన వసతుల కల్పనకూ అవకాశాలున్నాయి.

## గడపగడపకు ప్రభుత్వ పథకాలు..

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



గడప గడపకు ఇందిరమ్మ పథకాలు కార్యక్రమాన్ని వీఎం బంజర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టారు. పెనుబల్లి మండలం వి ఎం బంజర్ గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు. రైతులు వరి నాట్లు పడక నీటికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గోదావరి జలాలను నాగార్జునసాగర్ నీటిని కలిపి పెనుబల్లి మండల రైతులకు అందించడం, ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు శ్రీ బస్సు,ఆత్మీయ భరోసా, రుణమాఫీ,ఉచిత విద్యుత్తు,500 గ్యాస్, రైతు భరోసా, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం, ఆరోగ్య శ్రీ పెంపు తో పాటు ఇతర పథకాలను ప్రజలకు వివరించారు. రాబోవు కాలంలో కూడా మరిన్ని పథకాలు ప్రజలు నచ్చే మెచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేశారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల బిల్లుల విషయంలో ఏమన్నా ఇబ్బందులు తలెత్తుతున్నాయా... స్థానిక నాయకులు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు నేరుగా అందుతాయని దళారీ వ్యవస్థ లేదని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోగినేని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోట్టి కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య పుల్లయ్య, తాళ్లూరు రవి, భూక్య ప్రసాద్,ఆచంట శ్రీనివాసరావు, పొట్రూ వెంకటేశ్వర్లు, ముత్తూరు సత్యం,వంగా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కల్పించాలి.
-వర్షాకాలం దృష్ట్యా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి.
-సింగరేణి మండలం కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లిజూలై 28) సింగరేణి మండలంలో ఆకస్మికంగా తనిఖీలు చేసిన ఖమ్మం జిల్లా కలెక్టర్.ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం వైద్యులపై ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలలో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం సింగరేణి మండలం కారేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి,ఓ.పి. సేవలు,ఐ.పీ. సేవలు,రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్,ఐపీ రికార్డ్స్,మెడికల్ ఫార్మసి,ఫీవర్ రిజిష్టర్ లను పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,డాక్టర్లు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.రోగులకు వైద్యం పై సమగ్రంగా వివరాలు తెలిపి మందులు వాడే పద్దతిని వివరించాలని అయన అన్నారు.వర్షాకాలం సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని, ఆరోగ్య కేంద్రం ఆవరణలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఆవరణంలో పిచ్చి మొక్కలు,ముండ్ల చెట్లు తొలగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి సీజనల్ వ్యాధులు మలేరియా,చికెన్ గున్యా,డెంగ్యూ,తదితర వ్యాధుల వ్యాప్తి




నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని తెలిపారు.జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మలేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లలో ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.ఆసుపత్రిలో అవసరమైన మందులు,వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి తహసీల్దారు రమేశ్, యంపిడివో రాజేందర్, వైద్యాధికారులు,ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 29 జూలై 2025

# బొగ్గు ఉత్పత్తిలో కనీసం 50% రెగ్యులర్ ఉద్యోగుల ద్వారా జరగాలి.

## – సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సోమవారం నాడు స్థానిక కొత్తగూడెం ఏరియా జె.వి.ఆర్.ఓ.సిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ ఉప్పు శ్యామ్ సుందర్ అధ్యక్షతన గేట్ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ సింగరేణి బొగ్గు ఉత్పత్తిలోనే కాదు, విద్యుత్ ఉత్పత్తిలోనూ కీలకపాత్ర పోషిస్తున్నదని, దేశ అభివృద్ధికి విద్యుత్ అత్యవసరం కాగా, విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు ప్రధాన ఇంధనంగా ఉందని పేర్కొన్నారు. అయితే ఉత్పత్తి లక్ష్యాలను పెంచుకుంటూ, యాజమాన్యాలు తప్పుడు విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. ప్రతి సంవత్సరం రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య తగ్గిపోతూ ఉండడం, రిటైర్డ్ ఉద్యోగుల స్థానాల్లో కొత్త నియామకాలు జరగకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ప్రస్తుతం దేశంలో బొగ్గు ఉత్పత్తిలోసింగరేణి వాటా – 10%, కోల్ ఇండియా వాటా – 75%.ఈ ఉత్పత్తిలో సింగరేణిలో 70%,కోల్ ఇండియాలో 80% ఉత్పత్తి కాంట్రాక్ట్ కార్మికుల ద్వారా జరుగుతోంది అని అన్నారు.గతంలో సింగరేణిలో 1.3 లక్షల మంది ఉద్యోగులతో 25–30 మిలియన్ టన్నులు ఉత్పత్తి జరిగితే, ప్రస్తుతం కేవలం 39,000 మంది ఉద్యోగులతోనే 70 మిలియన్ టన్నులు ఉత్పత్తి జరుగుతోంది. అదే విధంగా కోల్ ఇండియాలో ఒకప్పుడు 6.5 లక్షల ఉద్యోగులతో 450 మిలియన్ టన్నులు ఉత్పత్తి జరిగితే, ఇప్పుడు 2 లక్షల ఉద్యోగులతో 800 మిలియన్ టన్నులు



ఉత్పత్తి అవుతోంది. విచారకరం ఏమిటంటే –ఉత్పత్తి పెరుగుతున్నా, ఉద్యోగులు తగ్గుతున్నారు!పర్మనెంట్ ఉద్యోగాలకు అవకాశాలు తగ్గిస్తూ, తక్కువ వేతనాలు, భద్రత లేని పరిస్థితుల్లో కాంట్రాక్ట్ కార్మికులను వినియోగిస్తున్నారు. వారికి హెచ్ పి సి వేతనాలు, సురక్షిత పరికరాలు, వైద్య సదుపాయాలు, క్వార్టర్లు లాంటి మౌలిక హక్కులు లేవు. తెలంగాణలో గత 12 సంవత్సరాలుగా కనీస వేతన సవరణ జరగలేదు. హెచ్ పి సి వేతనాలు అమలు కావడం లేదు అని ఆయన అన్నారు.ఈ నేపథ్యంలో అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ వర్కింగ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించి ఉద్యోగ భద్రత, బొగ్గు పరిశ్రమల భవిష్యత్తు, సాంకేతిక సామర్థ్య పరిరక్షణ కోసం జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు ప్రజా అవగాహనతో ఉద్యమాల పిలుపు నిచ్చింది. ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలి

**–జిల్లా కేంద్రానికి దీటుగా ఏదులాపురం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు**

**–వచ్చే ఎన్నికల్లో గెలూపే లక్ష్యంగా వార్డుల్లో పని చేయాలి**

**–పార్టీకి దశాదిశ కార్యకర్తలే ముఖ్యం**

**–ముద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**



ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ముద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి వెంకటనారాయణ అన్నారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 23 డివిజన్ అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ... అధికారంలో మన పార్టీ ఉన్నా కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వలన పనులు ముందుకు సాగడం లేదని, అందుకోసమే కార్యకర్తలే గ్రామాల్లో కలియతిరిగి వారి వారి సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే ఖమ్మం రూరల్ మండలంలో వందల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీకారం చుట్టిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రమైన ఖమ్మం కార్పొరేషన్ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు దీటుగా నూతనంగా ఏర్పడిన ఎదులాపురం మున్సిపాలిటీలో సైతం అదే రీతిలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని ఆయన గుర్తు చేశారు. గతంలో నాయుడుపేట నుండి పల్లెగూడెం వరకు పోయే రహదారి చిన్నగా ఉండటంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, దీంతో గతంలో అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. కాగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విషయం చెప్పగానే వెనువెంటనే రోడ్డు వెడల్పు కార్యక్రమాలు చేపట్టడంతో ప్రమాదాలు ఆగిపోయాయని ఈ విషయంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వచ్చే ఎన్నికల్లో ప్రజలకు వివరించాలని తద్వారా అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండానే ఎగరాలన్నారు. అదిశగా కార్యకర్తలు ఇప్పటినుంచే గ్రామాల్లో కలియ తిరగాలన్నారు.

**అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన అభ్యర్థులు...**

1 డివిజన్ ( పల్లెగూడెం) అధ్యక్షుడిగా తిప్పిరెడ్డి అవినాష్ రెడ్డి, అదేవిధంగా ఒకటవ డివిజన్లో విలీనమైన రెడ్డిపల్లి కి దొంతగాని నరేష్ లను అధ్యక్షులుగా నియమించారు. అంతేకాకుండా కార్యదర్శిగా బొడ్డు వెంకటేశ్వర్లు కార్యకర్తల అభీష్టం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా 2 వ డివిజన్ (కరుణగిరి) అధ్యక్షుడిగా ఏనుగు మహేష్, కార్యదర్శిగా యాకూబ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే 23వ డివిజన్ (సత్యనారాయణపురం, కొత్తూరు) అధ్యక్షుడిగా తోట చిన్న వెంకటరెడ్డిని, కార్యదర్శిగా కందరబోయిన వెంకటరాములను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొర్లకొండ శ్రీనివాసరావు, చీకటి శ్రీను, చంద్రగిరి నగేష్, సంఘాని వెంకటేశ్వర్లు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ర్యాలీ ని జయప్రదం చేయండి

**–బీజెవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు పర్యటన సందర్భంగా చేపట్టిన ర్యాలీ ని జయప్రదం చేయాలని బీజెవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ కోరారు. మండల కేంద్రం లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఖమ్మం జిల్లా పర్యటన కు వస్తున్న సందర్భంగా



నాయకన్ గూడెం వద్ద నుంచి కార్ల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం పట్టణంలో కాల్వ ఒడ్డు నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సప్తపది ఫంక్షన్ హాలులో నిర్వహించే సమావేశం లో బూత్ అధ్యక్షులు తప్పకుండా పాల్గొనాలని సూచించారు. ఈ విలేకర్ల సమావేశంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,సూరేపల్లి జ్ఞానరత్నం, యం.గోవిందరావు,కల్యాణం నాగేశ్వరరావు, కొండా హర్ష తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లుకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి..

**–అదనపు కలెక్టర్ కు కస్నాతండ గిరిజనుల వినతి.**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**



ఖమ్మం రూరల్ మండలం కాచిరాజు గూడెం రెవెన్యూ పరిధిలోని తమ భూమి సర్వే నెంబర్ తో కాచిరాజు గూడెంకు చెందిన భార్య, భర్తలు ఇద్దరు కలిసి రాజకీయ అండదండలతో అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడి తమ గిరిజనులను బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ... కస్నాతండా కు చెందిన గిరిజన మహిళలు ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి భవన సముదాయంలో జరిగిన గ్రీవెన్స్ డే లో అదనపు కలెక్టర్ కు గిరిజన మహిళలు తమ గోడును వెలుబుచ్చారు..అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కు కస్నాతండ గిరిజన మహిళలు వినతి పత్రం సమర్పించారు.. ఈ మేరకు బాధితులు మాట్లాడుతూ.. కాచిరాజు గూడెం రెవెన్యూ పరిధిలో తమ హక్కుభుక్తంలలో గల 267 సర్వేనెంబర్లో తమ తాత ముత్తాతల నుండి తమకు వారసత్వంగా వస్తున్న భూమిని తాము వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, తమ భూమిపై కాచిరాజుగూడెంకు చెందిన భార్య భర్తలు ఇద్దరు కలిసి తమ భూమికి చెందిన పట్టాదారు పాస్ పుస్తకాలు,టైటిల్ డీడ్స్ లేకుండానే అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్లు చేసుకొని తమకు భూమి లేకుండా చేయాలని కుట్ర పన్నుతున్నారని వారు వినతిలో తెలిపారు. తమ సర్వే నెంబర్లతో అక్రమ పద్దతిలో రిజిస్ట్రేషన్లు చేయించుకుని ప్రభుత్వ , ప్రైవేట్ బ్యాంకుల ద్వారా కోటి రూపాయలకు పైగా రుణాలను తీసుకున్నారని బాధితులు పేర్కొన్నారు..తమకు న్యాయంచేసి ఆదుకోవాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో అజ్మీర మంగమ్మ, అజ్మీర లీల, అజ్మీర జాను, అజ్మీర పెద్ద వెంకన్న,తదితరులున్నారు.

# బిసీల స్మశాన వాటికకు రహదారి ఏర్పాటు చేయాలి

**–సిపిఐ(ఎం) ఆద్వర్యంలో సంతకాల సేకరణ**

**–సిపిఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యురాలు గుడిమెట్ల రజిత**



**వైరా సూర్య మేజర్ న్యూస్:ు**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు హనుమాన్ బజార్ ఏరియాలో బిసిల స్మశాన వాటికకు రహదారి ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) వైరా పట్టణ నాయకురాలు గుడిమెట్ల రజిత డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) వైరా శాఖ ఆధ్వర్యంలో హనుమాన్ బజార్ లో గుర్తించిన స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ స్మశాన వాటికకు వెళ్ళడానికి రహదారి లేకపోవడం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రధాన రొడ్లుకు డ్రైనేజీ నిర్మాణం లేక వర్షాకాలం మురికి నీరు ఇండ్లలోకి వస్తుందని, దీనివలన దుర్వాసనతో పాటు దోమలు వృద్ధి చెంది అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. స్మశాన వాటికకు రోడ్డు నిర్మించి వీది లైట్లు ఏర్పాటు చేయాలని, నీటి వసతి కల్పించాలని, సీజనల్ వ్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని, పారిశుద్ధ్యం మెరుగు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల మోహన్ రావు, పార్టీ వైరా శాఖా కార్యదర్శి ఓర్సు సీతారాములు, సభ్యులు దేవళ్ళ కృష్ణ, వల్లపు ఏడుకొండలు, బత్తుల ప్రమీల, బండారు కరుణ, దేవుళ్ళ మంగ, ఉప్పు రామకృష్ణ, దండగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కూనంనేని భేటీ

**సంస్థ సిఎండి, డైరెక్టర్ పాతో నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘ చేర్చ**

**బస్టాండ్ నిర్మాణం, సిఎస్ఆర్ నిధులు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంకు సహకరించండి**

**ప్రతిపాదనలపై సానుకూల స్పందన లభించింది -ఎమ్మెల్యే కూనంనేని**





**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి ఉన్నతాధికారులతో కొత్తగూడెంశాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సోమావారం సంస్థ ప్రధానకార్యాలయం, కొత్తగూడెంలో భేటీ అయ్యారు. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, డైరెక్టర్ (పా) గౌతంతో కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక సదుపాయాలపై సుదీర్ఘంగా చర్చించారు. సింగరేణి సంస్థ నిర్వహణలో కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్ త్వరితగతిన అభివృద్ధి చేయాలని కోరారు. సిఎస్ఆర్ నిధులు పెద్దమొత్తంలో కేటాయించి నియోజకవర్గ పరిధిలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కార్పించాలని, జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం బస్టాండ్ పుననిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగూడెం ప్రధాన సింగరేణి వైద్యశాలను కార్పొరేట్ స్థాయి వైద్యశాలగా అభివృద్ధి చేయాలనీ, వైద్యుల కొరతను నివారించడంతోపాటు నిపుణులైన వైద్యులను నియమించాలని సూచించారు. కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారు నివసించే క్వార్టర్లలో సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రజలకు కావాల్సిన ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు లీజులో ఉన్న స్థలాలను కేటాయించాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అందేలా చెర్యలు తీసుకోవాలని, నిబంధనప్రకారం వారికి సౌకర్యాలు కల్పించేందుకు తగిన ఆదేశాలు జారీచేయాలని కోరారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై సంస్థ ఉన్నతాధికారులతో చేర్చలు జరిపామని ప్రధానంగా సిఎస్ఆర్ నిధులు, నూతన బస్టాండు నిర్మాణం, కూరగాయల మార్కెట్ సమీపంలోని సంస్థ కాంప్లెక్ నిర్మాణం, సంస్థ కార్మికుల సంక్షేమం, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చేర్చించామని, అధికారులు సానుకూలంగా స్పందించారని కూనంనేని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, రమణమూర్తి తదితరులు ఉన్నారు.

# ఘనంగా గిరిజన లంబాడిల తీజ్ పండుగ వేడుకలు





**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** మండలంలోని చుంచుపల్లి గ్రామపంచాయతీ తండాలో తీజ్ పండుగ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. లంబాడా సాంప్రదాయ ప్రకారం గోధుమలను నానబెట్టి తొమ్మిది రోజులు బుట్టలో సహజ సిద్ధ స్వచ్ఛమైన పశువుల ఎరువుతో నింపిన బుట్టల లో గోధుమ నారును వేసి పవిత్రంగా వాగు నీళ్లను తీసుకువచ్చి ప్రతి రోజు రెండు పూటలా పెళ్ళికాని అమ్మాయిలు నీళ్లను పోసి తొమ్మిది రోజులపాటు లంబాడీల సంప్రదాయ బద్ధంగా పూజలు లయ బద్ధంగా నృత్యం చేస్తూ ఎంతో ప్రేమతో ప్రకృతిని ఆరాధిస్తూ తీజ్ వేడుకలను నిర్వహిస్తారు. 9వ రోజు అనగా ఈరోజు పందిరి పైనుంచి తేజ్ బుట్టలను దింపి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మాయిలు వారి అన్నదమ్ములు పెద్దల తలపాగలలో తీజ్ ను ఉంచుతారు. అనంతరం తేజ్ బుట్టలు తెచ్చిన సోదరీల కాళ్ళను కడిగి సోదరుడు ఆశీర్వాదం తీసుకుంటారు. అనంతరం డబ్బు వాయిద్యాలు కొడుతూ నృత్యాలు చేసుకుంటూ దగ్గరలోని వాగులో నిమర్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీ బాయి, న్యాయవాది ఎల్ఎహ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, చుంచుపల్లి మాజీ సర్పంచ్ మలోత్ ధనలక్ష్మి, రాజా, హీరోలాల్, జయరాం, జమ్మి బాయి, శారద పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు గిరిజన దర్బార్లో దరఖాస్తులు పెట్టుకో వద్దు

**భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్...**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) -** ప్రభుత్వ ఉద్యోగులు గిరిజన దర్బార్లో దరఖాస్తులు పెట్టుకోవద్దని, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి, రాహుల్ సూచించారు.స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి,స్వయం ఉపాధి పథకాలకు నిరుద్యోగులైన యువతి యువకులు రైతులు ప్రజలు సంబంధించిన వారు మాత్రమే ప్రతి సోమవారం జరగనున్న గిరిజన దర్బార్ లో దరఖాస్తులు పెట్టుకోవాలని ఆయన సూచించారు.సోమవారం ఐటిడిఏ కార్యాలయం నందు నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి తన పరిధిలో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ,మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలియజేశారు.గిరిజన దర్బార్ లో ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల పట్టాల కొరకు, పోడు భూముల పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు ఋణాల కొరకు, మీసేవ కేంద్రాలు నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుట కొరకు,గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు కొరకు ,పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకొనుట కొరకు,జీవనోపాధి పెంపొందించుకోవడానికి సబ్సిడీ ఋణాల కొరకు ,కిరాణా షాపులు ,ఫ్యాన్సీ స్టోర్లు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు ,మోటారు , బోర్లు సైతం పంట పొలాలలో సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు,కొత్తగా చేపల సొసైటీలు, గురుకులాలలో ఐదవ తరగతి ఇంటర్మీడియట్లో అడ్మిషన్లు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలగురించి మాత్రమే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.. దరఖాస్తులను ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి ,అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించి, గిరిజనుల అభివృద్ధి కోసం ఐటీ ఏ పనిచేస్తుందని ఐటిడిఏ పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ,ఏవో సున్నం రాంబాబు,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్ ,డిటిఆర్ఓఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏడి అగ్రికల్చర్/ఎస్ ఓ భాస్కర్ ,ఏపీవో పవర్ వేణు, పివిటిజి అధికారి రాజారావు,మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అనసూయ, ఐటీడీఏ లోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు నరేందర్, భార్గవి, ప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నెట్ సేవల అంతరాయం పట్టించుకోని సంబంధిత నెట్వర్క్ కంపెనీలు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** గుండాల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తరచుగా సిగ్నల్, ఇంటర్నెట్ సేవల అంతరాయం ఏర్పడుతున్న సంబంధిత నెట్వర్క్ కంపెనీలు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎయిర్టెల్, జియో నెట్వర్క్ సిగ్నల్ మండల కేంద్రానికి సుమారుగా నాలుగు ఐదు కిలోమీటర్ల పరిధిలోనే వస్తుంది. మిగతా ప్రాంతాల్లో అక్కడక్కడ సిగ్నల్ అందుతూ ఉంటుంది. ఈ మధ్యకాలంలో మండల కేంద్రంలో ఎయిర్టెల్ జియో నెట్వర్క్ సిగ్నల్, ఇంటర్నెట్లో తరచుగా అంతరాయాలు ఏర్పడుతున్న సంబంధిత కంపెనీలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గత రెండు రోజులుగా జియో, ఎయిర్టెల్ నెట్వర్క్ సిగ్నల్ రావటం లేదు మండల కేంద్రంలో జియో ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ స్పీడ్ గా ఉంటుందని కొంతమంది వినియోగదారులు అధిక మొత్తంలో చెల్లించి ఏర్పరచుకున్న సంబంధిత నెట్వర్క్ రాకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో బాధితులకు అర్థం కావడం లేదు. సంబంధిత నెట్వర్క్ కస్టమర్ కేర్ కు ఫోన్ చేస్తే త్వరలో సమస్యను పరిష్కరిస్తామని చెప్పడమే కానీ సమస్య సమస్య లాగానే మిగిలిపోతుందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితులు సంబంధిత నెట్వర్క్ అధికారులకు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడంతో ప్రజలు మీసేవ ఇతరత్రా పనుల విషయంలో సకాలంలో సేవలు అందక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత నెట్వర్క్ కంపెనీలు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి ఏజెన్సీ మండలమైన గుండాల మండలంలో సిగ్నల్, ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చిన సీఐ తాటిపాముల సురేష్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు పట్టణం లోని రౌడీషీటర్లకు సోమవారం సీఐ సురేష్ కౌన్సిలింగ్ ఇచ్చారు.రాబోయే పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు రౌడీ షెటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చామని తెలిపారు.చిన్న, పెద్ద నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా సిఐ హెచ్చరించారు.గత నాలుగు రోజుల క్రితం ఇల్లందు సిఐ గా బాధ్యతలు చేపట్టిన సురేష్ పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రజల సహకారాన్ని పొందేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగానే మొదటిసారిగా రౌడీ షీటర్ లను సమీకరించి వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిఐ సురేష్ తో పాటు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, హసీన, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి జన జాతీయ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వివేక్**

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత గ్రాం పథకం 90% రాయితీని ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది.దీని ద్వారా పేద ప్రజల అభివృద్ధి చెందుటకు మేకలు, గొర్రెలు, లేయర్స్ కోళ్ళు, పందులు పెంపకము నిర్వహించు కొనుటకు ఉపయోగపడుతుందని మండల రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వివేక్ సూచించారు. ఈ పథకానికి ఆధార్ కార్డు జిరాక్స్, పోడు భూమి పట్టా జిరాక్స్, బ్యాంక్ ఎకౌంటు జత పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సిబ్బంది రమేష్ బాబు, గణేష్ బాబు రైతులు పాల్గొన్నారు.

# దారపాడు కాలనీ నుంచి కిష్టారం రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి



**గుంతలమయమైన రోడ్డు, ఇబ్బందులు పడుతున్న ప్రజలు.**

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** దారపాడు కాలనీ నుంచి కిష్టారం రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామం లో పర్యటించి అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రోడ్డు ను పరిశీలించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఏళ్ళ తరబడి రోడ్డు లేక కొత్తూరు, దారపాడు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. గిరిజన ప్రజలకు రోడ్డు నిర్మాణం అవుతుందన్న ఆశలు అడియాశలు చేశారని విమర్శించారు. కోయగూడెం ఓసి ప్రభావిత గ్రామాల అభివృద్ధికి డిస్ట్రిక్ట్ మినిరల్ ఫండ్ ద్వారా నిధులు కేటాయించాలని, అదేవిధంగా మండలం లో విషజ్వరాలు ప్రబలుతున్నాయని, గ్రామాల్లో వెంటనే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డెంగీ దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, కొత్తూరు గ్రామస్తులు జార ముత్తయ్య,జార సమ్మయ్య, ఇరప బుచ్చయ్య, ఇరప స్వామి, ఇరప నర్సయ్య, పాయం మల్లేష్, నాలి శేఖర్, ఎల్లబోయిన రాంబాబు, ఇరప దేవరాజ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి యూరియా సరఫరా చేయాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైను ప్రజాపంథా డిమాండ్**




**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని వ్యాపారస్తులు ఎవరికివారు ఇష్టం వచ్చినట్టు రేట్లకు విక్రయిస్తూ ఆదివాసి గిరిజనుల రైతులను దోచుకుంటున్నారని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆందోళన చెందుతున్నారని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం పలు సమస్యలపై వ్యవసాయ శాఖ అధికారి ఏవో అనిల్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుండి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, ఇతర మంత్రులు, అధికారులు యూరియా ఎలాంటి కొరతలేదని రైతులకు అవసరమైనంత సరఫరా చేస్తామని ప్రకటనలు ఇస్తున్నారు కానీ వాస్తవానికి క్షేత్రస్థాయిలో దీనికి భిన్నంగా ఉంది. సహకార సంఘాల కేంద్రాల వద్ద పాసుబుక్కులు, చేతబట్టుకొని రైతులు తెల్లవారుజాము నుంచి పడిగాపులు కాస్తున్నారని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొగ్గెల వెంకటేశ్వర్లు,రామనాథం, మాచర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు హైఅలెర్ట్





**విస్తృతంగా తనిఖీలు చేపట్టిన భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు..**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** మావోయిస్టులు వారోత్సవాల నేపథ్యంలో భద్రాచలం పోలీసులు హై అలెర్ట్ అయ్యారు. సోమవారం సీఐ నాగరాజు ఆధ్వర్యంలో భద్రాచలంపట్టణ%శీ% లో విస్తృత తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఆపి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.. వారి వద్ద బ్యాగులను తనిఖీ చేశారు. బస్టాండ్ ఏరియా నుంచి మొదలై యూబీ రోడ్డు, అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్, చెక్పోస్ట్ మీదుగా నడుచుకుంటూ వెళ్ళి క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా పలు లాడ్జీలను సైతం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లాడ్జీలలో ఉంటున్న వారిని వివరాలు అడిగి ఆధార్ కార్డు ప్రూఫ్ కావలసిన గుర్తింపు కార్డులను చూశారు. పలు ప్రధాన కూడళ్లో ద్విచక్రవాహనాలను, ఆటోలను, భారీ వాహనాలను ఆపి సంబంధిత ధృవ పత్రాలను,వాహనాలను తనిఖీ చేశారు. బస్టాండ్ ఏరియాలో పర్యటించి అనుమానితుల బ్యాగులను తనిఖీ చేశారు. ఈ క్రమంలో రోడ్లపై వాహనాలను నిలిపిన వారికి, త్రిబుల్ రైడింగ్ చేస్తున్న వారికి, హెల్మెట్, సంబంధిత ధృవపత్రాల లేకుండా అజాగ్రత్తగా వాహనాలను నడుపుతున్న వారిని ఆపి ఫైన్ వేశారు. వచ్చి పోయే వాహనాలను, కొత్తగా కనిపించే వారిని, తనిఖీలు చేపట్టాలని పట్టణపోలీసులను అలర్ట్ చేశారు.

# టూ టౌన్ పరిధిలో సిఐ ప్రతాప్ సిబ్బంది విస్తృత తనిఖీలు





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** చుంచుపల్లి మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ ఆదేశాల మేరకు డీఎస్పీ రెహమాన్ సూచనలతో 2టౌన్ సిఐ ప్రతాప్ ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీసులు నేషనల్ హైవే రుద్రంపూర్ పార్క్ వద్ద సోమవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా టూ టౌన్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది.సిఐ ప్రతాప్ ఆర్టీసీ బస్సులు తనిఖీలు చేస్తూ బస్సులోని ప్రయాణికులను ఆధార్ కార్డులు చూస్తూ వారు ఎక్కడ నుండి ఎక్కడికి ప్రయాణం చేస్తున్నారు ఎందుకు ప్రయాణం చేస్తున్నారో విచారిస్తూ అనుమానం ఉన్న వ్యక్తులను పూర్తిగా వారి సమాచారాన్ని సేకరించి పంపించారు. ప్రతి బస్సును, కారు, ఆటో, లారీలను స్వయంగా దగ్గరుండి తనిఖీలు నిర్వహిస్తూ వారి సమాచారాన్ని సేకరించి సరిన పత్రాలు చూపించిన వారిని పంపిస్తూ పలువురికి తగిన సూచనలు చేసారు. ఈ తనిఖీలలో టూ టౌన్ ఎస్ఐలు కిశోర్ కుమార్, ఎం .మనీషా ఏఎస్ఐలు జాన్సీ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, బుచ్చి రాములు, వీరస్వామి, గఫూర్, వజ్జా వెంకటేశ్వర్లు, ఓఎస్డి స్పెషల్ పార్టీ టూ టౌన్ పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఫీజులు చెల్లించకపోతే సచివాలయం ముట్టడిస్తాం




**విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు చెల్లించకపోతే ఊరుకునేది లేదని హెచ్చరిక**

**రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు నిర్వహిస్తాం**

**వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన**

**డాక్టర్ వివేక్, డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్**

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న రూ 8600 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్, డైట్ బిల్లులు విడుదల చేయాలని, పలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని చలో కలెక్టరేట్ నిర్వహించారు. తొలుత కెఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల మైదానం నుంచి నూతన కలెక్టరేట్ కార్యాలయం వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ 8600 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, బడ్జెట్ ప్రైవేట్ కళాశాలలో మూతపడుతున్నాయని, యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని, 5 నెలల కాలంలో పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులు విడుదల చేయాలని, రాష్ట్రంలో రెగ్యులర్ ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20వేలు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రి నియమించాలని, రాష్ట్ర యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దెభవనాల్లో నిర్వహిస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్లో ఉన్న మధ్యాహ్న భోజన పథక పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, గురుకులాల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ జరిపించాలని, విద్యార్థుల మరణాలను ఆపాలని కోరారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోనున్న ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బి వీరభద్రం, కేళోత్ సాయికుమార్, మాలోత్ శాంత్ కుమార్, గుగులోత్ సూర్య ప్రకాష్, భూక్య శ్రీకాంత్, సిహెచ్ రామచరణ్, గుగులోత్ శివ వర్మ, దేవేందర్, వీరేష్, దినేష్, దిలీప్, జవహర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను తప్పులు లేకుండా తయారు చేయాలి -జెడ్పి సీఈవో



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** అసెంబ్లీ ఓటర్ జాబితా నుండి పాత్ వారీగా గ్రామ పంచాయతీ ఓటర్ జాబితా తయారు చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి నాగలక్ష్మి (జెడ్పి-సీఈవో) సూచించారు. సోమవారం ఎంపీడీవో విజయభాస్కర రెడ్డితో కలిసి కేశవాపురం, బసవతారక కాలనీ గ్రామ పంచాయతీలలో తయారుచేసిన ఓటర్ జాబితాను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ఓటరు జాబితాను జాగ్రత్తగా ఎటువంటి తప్పులు లేకుండా తయారు చేయాలని తెలిపారు. అనంతరం నర్సరీలను పరిశీలించి మొక్కలను వారం రోజులలో నాటాలని, చిన్న మొక్కలు టాల్ ప్లాంట్ కన్వెన్షన్‌కు ఉంచుకోవాలని సూచించారు. కమ్యూనిటీ ప్లాంటేషన్, కమ్యూనిటీ సోక్ పిట్ పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోరండ్ల రంగా, కార్యదర్శులు కృష్ణవేణి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగ కాంపిటీషన్‌కు ఎంపికైన జూలూరుపాడు వాసులు

### ఎంపికైన వారిని సన్మానించిన ఆరోగ్య జీవన యాత్ర,మార్నింగ్ వాకర్స్ సభ్యులు





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -** రాష్ట్రస్థాయి యోగ ఆసనాల పోటీలకు జూలూరుపాడు మండల వాసులు ఎంపికయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగ ఆసనాల పోటీలను నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలో ఏర్పాటు చేసిన పోటీలకు వివిధ వయస్సు గల వారిని విభజించి పోటీలు నిర్వహించి..వారితో యోగ ఆసనాలను ప్రదర్శింపచేసారు. ఈ ప్రదర్శనలో జూలూరుపాడు మండలానికి చెందిన రాయి బసవయ్య,వేల్పుల బోసు,పెండ్యాల నరేష్ లు యోగాలో ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించడంతో 1,3,4 స్థానాల్లో నిలిచి పథకాలు సాదించారు. జూలూరుపాడు మండలానికి చెందిన ముగ్గురు రాష్ట్ర స్థాయి యోగ ఆసనాల పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరచి రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన బసవయ్య, బోస్, నరేష్ లను జూలూరుపాడు ఆరోగ్య జీవన యాత్ర, మార్నింగ్ వాకర్స్ క్లబ్ సభ్యులు సోమవారం అభినందించారు. మిత్రులను అభినందలు తెలుపుతూ శాలువాలతో సన్మానించి పూల బోకే లను అందించి సత్కరించారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని శుభాకాంక్షలు తెలిపారు. పథకాలు సాధించి రాష్ట్రస్థాయి యోగ ఆసనాల పోటీలకు ఎంపికైన వారు మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా వాకింగ్,యోగ ఆసనాలు చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక శారీరక దృఢత్వం లభిస్తుందని, ఆరోగ్య జీవన యాత్ర సభ్యులతో సభ్యుల ప్రోత్సాహంతో పట్టుదలగా నిరంతర యోగ సాధన చేయడం ద్వారా జిల్లాస్థాయి యోగ పోటీల్లో పాల్గొని ఆసనాలను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. తమను వెన్నంటి ప్రోత్సహించిన మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య జీవన యాత్ర,మార్నింగ్ వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ గని ఏజెంట్‌ను సన్మానించిన కూసన వీరభద్రం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలోని పివికే 5 అండర్ గ్రౌండ్ గనిలో ఏజెంట్ గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రామ్ భరోస్ మహతోని గని మేనేజర్ శ్యాం ప్రసాద్ కార్యాలయంలో టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకేతో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీవీకే 5 ఫిట్ సెక్రెటరీ నెమిళ్ళ వెంకటేశ్వర్లు, అఫ్జల్, రాకేష్, పాల్గొన్నారు.

## వర్షానికి ఇల్లు కూలిపోయిన సందేల రాధ కుటుంబాన్ని ఆదుకోవాలి

### ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కోల్పోయిన సందెల రాధా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పక్క ఇంటి నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఇల్లు కోల్పోయిన రాధా కుటుంబాన్ని పరామర్శించి ఆ ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరుపేదరాలుగా ఉన్న రాధా రేకుల ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్న క్రమంలో హఠాత్తుగా రేకులు విరిగి మీద పడే సమయంలో తన ప్రాణాన్ని మాత్రం కాపాడుకోగలిగిందని లేదంటే ప్రాణం పోయే ప్రమాదం ఉండేదని అన్నారు. తిరిగి మళ్లీ కొత్త ఇల్లు నిర్మించుకునే స్థోమత కూడా ఆ మహిళకు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని ప్రభుత్వం స్పందించి బాధ కుటుంబానికి పక్కా ఇల్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారుడు హెల్మెట్ ధరించాలి

### ఎస్సై సోమేశ్వర్

### ముమ్మరంగా వాహన తనిఖీలు



**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా సోమవారం స్థానిక ఎస్సై సోమేశ్వర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై సోమేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి త్రిబుల్ డ్రైవింగ్ చేయరాదని బండి ధ్రువ పత్రాలు లైసెన్సు కలిగి ఉండాలన్నారు. మైనర్ విద్యార్థులు టూ వీలర్ బైకులు తోలవద్దని ప్రయాణికులను హెచ్చరించారు.

## నిరుపయోగంగా ఉన్న జిమ్ సెంటర్‌ను తిరిగి ప్రారంభించాలి

### బిల్డింగు మరమ్మత్తులు చేసి యువతకు జిమ్ పరికరాలు ఇవ్వాలి

### సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** పాత కొత్తగూడెంలో నిరుపయోగంగా ఉన్న జిమ్ సెంటర్ ను తిరిగి ప్రారంభించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపయోగంగా ఉన్న జిమ్ సెంటర్ ను సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం ఆనాటి ప్రభుత్వం స్థానిక యువతకు వ్యాయామశాలను ఏర్పాటు చేసిందని కానీ కార్యక్రమంలో దాని సరైన పర్యవేక్షణ లేకపోవడం వలన జిమ్ పరికరాలన్నీ దొంగలు ఎత్తుకుపోయారని ఆయన అన్నారు. అలాగే జిమ్ సెంటర్ భవనం కూడా శిథిలావస్థకు చేరుకుందని ఆ భవనం నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆయన అన్నారు. ప్రభుత్వం యువతకు వ్యాయామం అందించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన జిమ్ సెంటర్ నిరుపయోగంగా మారడంతో ఆ లక్ష్యం నెరవేరట్లేదని ఆయన అన్నారు. అందుకని ప్రభుత్వం తక్షణమే స్పందించి పాత కొత్తగూడెంలో నిరుపయోగంగా ఉన్న జిమ్ సెంటర్ తిరిగి ప్రారంభించాలని అందుకు శిథిలావస్థకు చేరిన భవనాన్ని మరమ్మత్తులు చేయాలని ఆయన కోరారు. బిల్డింగ్ మరమ్మతులతో పాటు జిమ్ పరికరాలు కూడా అందిస్తే ఈ ప్రాంతంలో యువతకు మంచి వ్యాయామ కేంద్రం ఉంటుందని ఆయన సూచించారు. వ్యాయామశాలలు ఏర్పాటు చేయడం వలన యువత శారీరక మానసిక దృఢత్వాన్ని కలిగి ఉంటారని దీనివలన గంజాయి డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు కూడా దూరమై సమాజానికి ఉపయోగపడే యువత తయారవుతుందని ఆయన హితోవు పలికారు. అందుకని చెడు మార్గంలో పడుతున్న యువతను సన్మార్గంలో నడిపించడానికి ప్రభుత్వం తక్షణమే వ్యాయామశాలను ప్రారంభించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మంద నాగకృష్ణ, నాయకులు కుక్కల ముత్తేష్, అట్ల వెంకటేష్, రామకృష్ణ, కిరణ్, ముత్తేష్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పి, సిఐ ఆధ్వర్యంలో ఇల్లందులో పోలీసుల తనిఖీలు

### అనుమానితుల బ్యాగుల చెకింగ్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఓ ఎస్ డి, ఇల్లందు డిఎస్పి సూచనలతో సోమవారం పోలీసులు పట్టణంలో తనిఖీలు నిర్వహించారు. మావోయిస్ట్ వారోత్సవాల నేపథ్యంలో సరిహద్దుల్లో హై అలర్ట్ గా ఉంటూ పోలీసులు సెర్చ్ ఆపరేషన్ ను జూలై 28 నుండి ఆగస్టు 03 వరకు జరపాలని నిర్ణయించారు. ఈ మేరకు ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్ర సరిహద్దుల్లో పోలీసుల విస్తృత తనిఖీలు చేపడుతూ, అదేవిధంగా ఈరోజు ఇల్లందు డిఎస్పి చంద్రభాను, ఎస్ హెచ్ ఓ టీ.సురేష్,ఎస్సైలు శ్రీనివాసరెడ్డి హసీనా ల ఆధ్వర్యంలో పట్టణంలో సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ వారి వివరాలను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పట్టణంలో మావోయిస్టు కార్యకలాపాలకు ఎవరైనా సహాయపడితే అది మా దృష్టికి వస్తే మాత్రం వారిపై కఠినమైన చర్యలు తీసుకొని పడతాయని తెలియజేశారు.

## బోడు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మావోయిస్టు వారోత్సవల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, డి.ఎస్.పి ఎన్. చంద్ర భాను , టేకులపల్లి సిఐ సత్యనారాయణ, సూచనల మేరకు, బోడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ విధుల్లో భాగంగా బోడు ఏరియా లో వాహనాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. ఎటువంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా, ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ , ఎవరి మీద అయినా అనుమానం కలిగిన , అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపించిన, అట్టి సమాచారాన్ని పోలీసు వారికి తెలిపి పోలీస్ వారికి సహకరించగలరని ప్రజలను తెలిపారు.

# నమ్మిన ప్రజలను నట్టేట ముంచారు

**చేతి గుర్తును నమ్మితే చిప్ప చేతికి ఇచ్చారు**

**కాంగ్రెస్ పాలనలో గ్రామ పరిపాలన అస్తవ్యస్తం**

**కాంగ్రెస్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అనడం దుర్మార్గం**

**బిసి రిజర్వేషన్ పోరాటం ఎన్నికల మాయ**

**విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం**




**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు హామీలను నమ్మి మార్పు కోసమని చేతి గుర్తుకు ఓటు వేసిన తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చిప్ప చేతికి ఇచ్చిందని బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు విమర్శించారు. సోమవారం చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు దొడ్డి తాతారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న రేగా కాంతారావు మాట్లాడుతూ ఆచరణ యోగ్యం కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో గ్రామ పరిపాలన అస్తవ్యస్తమైందన్నారు. వీధులలో చల్లడానికి గుప్పెడు బ్లీచింగ్ కూడా దిక్కు లేని పరిస్థితుల్లో గ్రామ పంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు సుభిక్షంగా ఉన్నాయని ఎటువంటి ఆటంకం లేకుండా అభివృద్ధి జరిగిందని తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలప్పుడు ఆరు గ్యారెంటీలు లంటూ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఓటు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బీసీలపై వల్లమాలిన ప్రేమ కనబరుస్తూ వారికి రిజర్వేషన్లు ఇప్పించేందుకు పోరాటం చేస్తున్నామని అంటున్నారని కానీ అది కేవలం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల ఓట్లను దండుకునే ప్రయత్నమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మిగతా రాజకీయ పార్టీలను కలుపుకొని అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకు వచ్చే విధంగా కార్యాచరణ చేయాలన్నారు. ఈ రకమైన ప్రయత్నాలు చేయకుండా కేవలం ఓట్ల కోసమే బీసీ రిజర్వేషన్ మంత్రం జపిస్తున్నదని అసలు బీసీలను మోసం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పేద ప్రజలకు అందవలసిన సంక్షేమ పథకాలు కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకేనని మంత్రులు ఎమ్మెల్యేలు బాహాటంగా చెప్పడం సిగ్గుచేటు అన్నారు. పథకాలన్నీ పార్టీ కార్యకర్తలకే ఇస్తే పేద ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.ఇందిరమ్మ ఇళ్ళు అని ఊదరగొడుతున్నారు కానీ అవి పూర్తయ్యే అవకాశం లేదన్నారు.ఏజెన్సీ ఏరియాలో గిరిజనులకు లబ్ధి చేకూరే విధంగా ఇసుక రీచ్ లను మంజూరు చేసిన ప్రభుత్వం అందులో వచ్చిన ఆదాయాన్ని ఖజానాలో జమ చేసుకుంటూ ధ్వంసం అయిన రహదారులను మరమ్మతులు చేయడం కానీ నూతన రహదారులను నిర్మించడం కానీ చేయకపోవడం వల్ల భద్రాచలం, పినపాక నియోజకవర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ కారణం వల్ల ఆ నియోజకవర్గాలలో అభివృద్ధి పదేళ్లు వెనక్కి వెళ్లినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే నూతన రహదారులు నిర్మిస్తామని హామీ ఇచ్చా.రు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఖజానాను నింపుకునే ఆలోచన తప్ప ప్రజల బాధలు పట్టవని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యారంగానికి పెద్దపీట వేసి అనేక నూతన పాఠశాలలు ,వసతి గృహాలు నిర్మించగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవితవ్యాన్ని చీకటిమయం చేస్తున్నదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకున్నదని ఈ కారణంగానే ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయదుందుభి మోగిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. గులాబీ శ్రేణులు స్థానిక ఎన్నికలలో సైనికుల్లా కష్టపడి పార్టీ అభ్యర్థులకు గెలుపుకు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మానె రామకృష్ణ, చర్ల మండల మాజీ అధ్యక్షుడు సోయం రాజారావు, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, సీతాపతి రాజు, పోలిన రామచంద్రరావు,మాజీ సర్పంచ్ కారం కన్నారావు, డివిజన్ యూత్ నాయకులు కాకి అనిల్ బీసీ సెల్ నాయకులు తోటపల్లి మాధవరావు, గోరంట్ల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు కొంబత్తిని రాము, తడికల బుల్లబ్బాయి,మండల యూత్ నాయకులు అంబోజీ సతీష్, ఇన్నమూరి సృజన్, కుక్కడపు సాయి, కట్టం కన్నారావు పాల్గొన్నారు.

# పత్తి మధ్య మునగ నాటండి.. లాభాలను రెట్టింపు చేసుకోండి..

**రైతులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య సూచనలు. ..**



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** పత్తి పంట మధ్య మునగ సాగు చేయడం ద్వారా లాభాలను రెట్టింపు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ పార్టీని రైతులకు సూచించారు. జిల్లాలోని రైతులకు వ్యవసాయంలో అత్యధిక లాభాలు గడించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్ కొన్ని ముఖ్యమైన సూచనలు, సలహాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో రైతులు శ్రమించి మంచి పంటలు పండించుకుంటూ వ్యవసాయాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు అన్నారు. అయితే ఇంకా కొన్ని అవకాశాలను రైతులు వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. ముఖ్యంగా మునగ సాగు గురించి గత సంవత్సరంలో మేము చేసిన అవగాహన కార్యక్రమాల వల్ల జిల్లాలో దాదాపు 100 ఎకరాల్లో మునగ సాగు జరిగింది. అలాగే, పత్తితో పాటు మునగను అంతరపంటగా వేసిన రైతుల సంఖ్య కూడా 300 ఎకరాలకు చేరుకుంది. అయినప్పటికీ ఈ పంటలో ఇంకా విస్తృతంగా అవకాశాలున్నాయి అన్నారు.ప్రస్తుతం రైతులు నాటిన పత్తి జనవరి%–%ఫిబ్రవరి మధ్య కాలంలో పంట తీసుకునే దశకు చేరుతుంది. ఇదే సమయాన్ని ఉపయోగించుకుని ఇప్పటి నుంచే మునగ మొక్కల తయారీకి సిద్ధం కావాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు విత్తనాలు, ప్లాస్టిక్ బ్యాగులు పొందవచ్చు. ఇంటి వద్దే మట్టి, ఎరువుతో కలిపి వీటిలో విత్తనాలు నాటి రెండు మూడు నెలల్లో మంచి మొక్కలు తయారు చేయవచ్చు అని అన్నారు . ఆ మొక్కలను సెప్టెంబరు నాటికి వర్షాలు తగ్గిన అనంతరం పత్తి పొలాల మధ్యలో నాటితే అది పంటగా మేలుచేస్తుంది. ఇది మనకు ఇప్పటికే టేకులపల్లి ప్రాంతంలో హైజా అనే ఆదివాసి ఆదర్శ రైతుల ద్వారా చూపబడిన సాఫల్యమైన పద్ధతి అని తెలిపారు.మునగ సాగు ద్వారా రైతులు ఆదాయం మరియు ఉపాధి రెండింటినీ సాధించవచ్చు. ఉదాహరణకు వెయ్యి చెట్లు నాటి ప్రతి చెట్టుకు కనీసం 100 కాయలు కాసినా, ఒక్కొక్క కాయకు రూ.2 రేటు వచ్చినా దాదాపుగా రూ.2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చు. అంతేకాకుండా ఆకులు కూడా మార్కెట్లోకి అమ్మితే కిలోకు రూ.10 వరకు రేటు దొరుకుతుంది. మార్కెటింగ్ లో ఎలాంటి సమస్యలూ ఉండవు. ఇప్పటికే మన జిల్లాలో మునగ సాగు చేస్తున్న రైతులు మార్కెటింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇతర ఉపాధి అవకాశాల విషయానికొస్తే, మునగ చెట్లకు ఆధారంగా తుమ్మ చెట్లు లేదా వేరే కర్రలను మునగ మొక్కలకు ఆధారంగా గుంతలు తీసి ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.19,000 వరకు లాభం పొందవచ్చు. ఈ విధంగా రైతులు తమ పొలంలో పనిచేసుకుంటూ ఉపాధి హామీ పథకం ద్వారా ఆదాయాన్ని కూడా సమకూర్చుకోవచ్చన్నారు.డ్రోన్ స్ప్రే వాడటం ద్వారా మందుల పిచికారీ, యూరియా స్ప్రే లాంటి పనులు సులభంగా చేయవచ్చు. యూరియా బస్తాల కోసం పోటీ చేయాల్సిన అవసరం లేకుండా నానో యూరియా వాడితే మొక్కలకు నేరుగా అవసరమైన పోషకాలు అందుతాయి.అలాగే బోర్ వెల్ పక్కన ఒక కుంట లో ఫామ్ పౌండ్ తవ్వించుకోవడం ద్వారా మంచి భూగర్భ జలాలు అభివృద్ధి పరుచుకోవటంతో పాటు భవిష్యత్ తరాలకు నీరు అందించవచ్చు. ఈ ఫామ్ పౌండ్ ను కూడా ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చన్నారు. వరిగడ్డి ని వాడుకుంటూ పుట్టగొడుగు సాగు చేపట్టి మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు . చేపల పెంపకం కోసం ఎకరాలు ఎకరాలు తవ్వవలసిన అవసరం లేకుండా ఒకే కుంటలో తక్కువ ఖర్చుతో చేపల పెంపకం చేపట్టి పది రెట్ల ఆదాయం పొందే అవకాశాలున్నాయి.మొక్కజొన్న పండించే రైతులు నీటి సౌకర్యం ఉంటే ఆయిల్ ఫామ్ సాగు చెప్పు చేపట్టాలని దానితో అత్యధిక లాభాలు పొందటంతో పాటుగా ప్రభుత్వం అనేక రకాల సబ్సిడీలను అందిస్తుందని ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు.వెదురు సాగుపై కూడా రైతులు దృష్టి పెట్టాలి అని కలెక్టర్ సూచించారు . ఒక ఎకరాలో సుమారు 160 మొక్కలు నాటి మూడు నాలుగు సంవత్సరాల్లోనే మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు. మధ్యలో అంతరపంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. దీనిలో అంతర్ పంటగా అదనంగా చెట్లు నాటితే మేతకు కూడా ఉపయుక్తంగా ఉంటాయి అన్నారు. జిల్లాలో దాదాపు 2.5 లక్షల మేకలు ఉన్న నేపథ్యంలో మేత అవసరాన్ని తీర్చేందుకు ఇది చక్కటి పరిష్కారం. మేక పాల ఉత్పత్తి ఆధారంగా లెక్కిస్తే ఉన్నదాంట్లో పది శాతం మేక పావు లీటర్ పాలను ఇచ్చిన కూడా ఈ రంగం నుండి సంవత్సరానికి రూ.10–12 కోట్లు వరకు ఆదాయం పొందడం సాధ్యం అవుతుందన్నారు.పట్టు సెరికల్చర్ పై ఆదివాసీ రైతులు దృష్టి పెట్టాలి. ఇందులో 90% సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ ఆదాయం పొందగలిగే ఈ రంగాన్ని ప్రారంభించేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు వేయాలి అన్నారు. త్వరలోనే మేము ఈ అన్ని అవకాశాలపై ప్రత్యేకంగా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నాము. అప్లికేషన్లు, సమాచారం, మరియు ఫోన్ నంబర్లను కూడా అందుబాటులోకి తీసుకొస్తాము కలెక్టర్ తెలిపారు. రైతులందరూ సెప్టెంబర్ నాటికి మునగ సాగు, వెదురు సాగు, చేపల పెంపకం, పుట్టగొడుగులు, సెరికల్చర్ వంటి విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించి, అనుసరించాలి. ఇది రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడమే కాకుండా, ఉపాధిని పెంచే మార్గం కూడా అవుతుంది. మన గ్రామాల్లో అభివృద్ధి దిశగా తీసుకునే కీలక అడుగు ఇదే అవుతుంది కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఓపెన్ స్కూల్ ద్వారా భవిష్యత్తు నిర్మించుకోండి

**అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్**



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) –** ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితుల కారణంగా పాఠశాల స్థాయిలోనే చదువును మానివేసినవారికి లేదా పదోతరగతి పూర్తయిన తర్వాత ఇంటర్మీడియట్ చదువు కొనసాగించలేకపోయినవారికి తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) మళ్లీ చదువుకునే అవకాశాన్ని కల్పిస్తోంది జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ వారు రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ విధానంలో చేరినవారు తమ ఉపాధి మార్గాలను వదులుకోకుండా ఖాళీ సమయాల్లో పాఠ్యాంశాలను అధ్యయనం చేస్తూ, పరీక్షలలో ఉత్తీర్ణులై ప్రామాణికమైన విద్యార్హతను పొందవచ్చు అని తెలిపారు. రెగ్యులర్ పాఠశాలలలో చదివినవారి సర్టిఫికెట్లతో సమానమైన గుర్తింపు ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లు కలిగి ఉంటాయి అన్నారు. ఓపెన్ విధానంలో కేవలం ఐదు సబ్జెక్టులతో పదోతరగతి లేదా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించవచ్చు అని, ఇంటర్మీడియట్‌ను ఒకే సంవత్సరంలో పూర్తిచేసుకునే అవకాశమూ ఉంటుంది అన్నారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ఓపెన్ స్కూల్ కేంద్రాల ద్వారా ఉచితంగా అందజేస్తారు అని తెలియజేశారు.ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ పొందేందుకు 2025 ఆగస్టు 31 నాటికి 14 సంవత్సరాలు నిండినవారు పదోతరగతికి అర్హులు కాగా, 15 సంవత్సరాలు వయస్సు నిండినవారు, పదోతరగతి ఉత్తీర్ణులైనవారు ఇంటర్మీడియట్‌కు అర్హులు. వయస్సు ధృవీకరణ పత్రంగా టి.సి., రేషన్ కార్డు లేదా సంబంధిత అధికారులిచ్చిన పుట్టినతేదీ ధృవీకరణ పత్రం సరిపోతుంది అని తెలిపారు . అపరాధ రుసుము లేకుండా దరఖాస్తులు 31 జూలై 2025 లోపు స్వీకరించబడతాయి అన్నారు. అనంతరం 01 ఆగస్టు 2025 నుండి 28 ఆగస్టు 2025 వరకు అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. పదోతరగతికి రూ.100, ఇంటర్మీడియట్‌కు రూ.200గా రిజిస్ట్రేషన్ రుసుము నిర్దేశించబడింది. ఆసక్తి గలవారు మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మద్దినేని పాపారావును సెల్ నెంబర్ 8008403522 లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,మద్దినేని పాపారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్, పరిశ్రమల శాఖ అధికారి పృథ్వి మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 29 జూలై 2025

# ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులుగా తేలే రాకేష్

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా ఖమ్మం జిల్లాకు చెందిన తేలే రాకేష్ హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. తేలే రాకేష్ ఖమ్మం నగరంలో ప్రగతిశీల యువజన సంఘం ఉద్యమ ప్రస్థానాన్ని 2014లో ప్రారంభించి అంచెలంచెలుగా ఎదుగుతూ 2016లో నగర కోశాధికారిగా, డివిజన్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ, ఉద్యమ అవసరాల రీత్యా కామేపల్లి ప్రాంతానికి వెళ్లడం జరిగింది. తర్వాత 2021 లో జిల్లా కార్యదర్శిగా, 2022లో ఆర్మూర్ లో జరిగిన జనరల్ కౌన్సిల్లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, 2023 అక్టోబర్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేసి, ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిక్కుల భరత్ రాష్ట్ర నాయకులుగా ప్రేమ్ సింగ్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారం కోసం యువతను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్మించేందుకు కృషి చేస్తామ న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యా యి అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోట్ల ఉద్యోగాలు అందించి నిరుద్యోగం లేకుండా చేస్తామని ప్రకటన కేవలం నోటి మాటలకు ప్రకటనలకే పరిమితమైంది తప్ప ఆచరణలో లేదని తెలిపారు. తక్షణమే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని లేని పక్షంలో ప్రగశీల యువజన సంఘం నిరుద్యోగ సమస్య పరిష్కారానికై పోరాటాలు విస్తృతం చేస్తామన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా యువతను డ్రగ్స్ గంజాయి మత్తు పానీయా లకు అలవాటు చేసి వారి పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబి స్తున్నారన్నారు. తక్షణమే మత్తు పదార్థాల అరికట్టి మత్తు పదార్థాలు పంపిణీ చేసే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. దేశంలో యువత ప్రశ్నించే తత్వాన్ని పెంచడం కోసం పాలకవర్గాలు అనుసరిస్తున్న యువత వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాల రూపకల్పన చేస్తామన్నారు.

# ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ... గుడిసెల ఏర్పాటు..!

**-రెవిన్యూ, పోలీసులు రంగ ప్రవేశం ఉద్రిక్తత పరిస్థితులు**

**-గుడిసెలు తొలిగిస్తే ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరిక**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు ఏర్పాటు చేయటంతో అధికారులు తొలిగించే క్రమంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కట్టుకొమ్ముతండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో సోమవారం కొంత మంది గుడిసెలు ఏర్పాటు చేసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు ఘటనా స్థలం కు చేరుకుని అడ్డుకున్నారు.ఈ క్రమంలో ఆరుపులు, కేకలతో ఆందోళనకారులు అడ్డుతగిలారు.గుడిసెలను తొలిగిస్తే ఆత్మహ త్యలు చేసుకుంటామని బెదిరించారు.దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు.గతంలో బి.వెంకటేశ్వర్లు అను అతనికి పట్టాను అందించారని బాధితుడు తెలిపారు.కానీ ఆ స్థలం ను అంగన్వాడీ కేంద్రం తో పాటు పంచాయతీ భవనం కు కేటాయించాలని అధికారులు పేర్కొన్నారు. దాదాపు మూడు గంటల పాటు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనకారులతో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అల్లం రవి చర్చలు నిర్వహించారు. తాత్కాలికంగా గుడిసెల ఏర్పాటును నిలిపివేయాలని సూచించడంతో ఆందోళనకారులు శాంతించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తేవాలి

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 28 :




కల్లూరు జూలై 27 2025 తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కారం సంఘం మండల మహాసభయజ్ఞ నారాయణపురం గ్రామంలో తన్నీరు కృష్ణార్జునరావు అధ్యక్షతన జరిగింది సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు హజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భాగంగా కేంద్రంలో 50 లక్షల 60 వేల కోట్ల బడ్జెట్ పెరిగిన కేవలం 69 వేల కోట్లు కేటాయించి ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కాకుండా అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు .గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనులు తగ్గి ఉపాధి కోసం ఎదురుచూస్తున్న కూలీలకు పని కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఉపాధికి నిధులు తగ్గించడం వల్ల ఇతర పనులకు కారు చౌకగా కూలీలు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆయన విమర్శించారు. గ్రామాలలో ఆదాయాలు లేక వైద్యంకు, కుటుంబ అవసరాలకు, కుటుంబ పోషణకు ,ఆర్థిక వనరులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం కూలి చట్టం అమలు కోసం వ్యవసాయ కార్మికుల భద్రత ,రక్షణ, కోసం సమగ్ర కూలి చట్టం తేవాలని, ఆ చట్టం అమలుకి గ్రామపంచాయతీలను వేదికలుగా నిర్ణయించాలని కూలీలందరినీ పంచాయతీ పరిధిలో కేరళ తరహాలో నమోదు చేసి పనులన్నింటికీ రేట్లు నిర్ణయించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించి ఉపాధికి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరంలో ప్రతి సభ్యుడికి 200 రోజులు పని కల్పించాలని, ఆయన డిమాండ్ చేశారు. కూలీల రక్షణకు ,భద్రతకు, కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికే వ్యవసాయ కూలీలకు,ఉపాధి కూలీలకు , పౌష్టిక ఆహారపదార్థాలు, కుటుంబ అవసరాలకు అందుబాటులో లేక పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని పేద కుటుంబాల పోషణ రక్షణ కోసం ప్రతి కూలి కుటుంబానికి నెలకు పదివేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం ఐక్యంగా పోరాటం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ అధికారంలోకి రావడానికి ముందు స్విస్ బ్యాంకు లో ఉన్న 75 లక్షల కోట్ల నల్లధనాన్ని తెచ్చి పేదల బ్యాంక్ అకౌంట్లో ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తానని వాగ్దానం చేశాడు. భారతదేశంలో కాంగ్రెస్ పాలనలో నిరుద్యోగం పెరిగినందున నన్ను గెలిపిస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగాన్ని లేకుండా చేస్తానని ప్రజలకు వాగ్దానం చేసి నేడు ప్రజలను, నిరుద్యోగులను, మోసం చేశాడు. జీఎస్టీ పేరుతో ప్రతి నెల రెండు లక్షల కోట్లు వసూలు చేస్తున్నాడని, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ అమ్మకానికి పెట్టాడు, రైతు వ్యతిరేక, మహిళా వ్యతిరేక కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక ,చట్టాలను అమలు చేయాలనే ప్రయత్నంలో ఉన్నాడని,దేశ సంపదను పేదల కష్టార్జితాన్ని ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చిన సంపదను అంబానీ ,అదానికి దోచిపెడుతున్నాడని శ్రీ జాజిరి అన్నారు. సమస్యల పరిష్కారం చేతకాక పేదలు తినే తిండి మీద, కట్టుకునే బట్టల మీద, మనుషుల ఆహార అలవాట్ల మీద ,ఆంక్షలు విధించి దళితులను, గిరిజనులను మహిళలను మత ఉన్మాదం తోటి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు పేదలు ఐక్యంగా పోరాడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీలు మహిళలకు ప్రతినెలా 2500 ఇస్తానని హామీ ఇచ్చారు. అమలు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పనిని విస్తరిస్తామని రోజు కూలి 400 రూపాయలు ఇస్తామని సంవత్సరంలో 150 రోజులకు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .వలసల నివారణ కోసం ఉన్న ఊర్లోనే ఉపాధి కోసం పనులు చేయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు .సమగ్ర కూలి చట్టం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేరళ తరహాలో చట్టం చేయాలని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కూలిరేట్లను నిర్ణయించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి అంజయ్య రైతు సంఘం జిల్లా నాయకులు మాదల వెంకటేశ్వరరావు,మాట్లాడుతూ పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని 13 మందితో ఎన్నుకోవడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా దోమతోటి పుల్లయ్య తన్నీరు కృష్ణార్జునరావు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మోదుగు వెంకయ్య సామినేని హనుమంతరావు వీరభద్రం వీరవల్లి బాబు మండే పూడి వెంకటేశ్వరరావు పల్లి రాజేష్ జినుగు శీను రావి వెంకట సత్యం మహిళలు వ్యవసాయ కార్మికులు పాల్గొని మహాసభను జయప్రదం చేయడం జరిగింది .

# సీపీఎం సానుభూతిపరుడు మృతి...

## నివాళులర్పించిన పలువురు నాయకులు...



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ఖమ్మం రూరల్ మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సానుభూతిపరుడు గొడ్డుగోర్ల వెంకట బుచ్చి (50) గుండెపోటుతో సోమవారం అకాల మరణం చెందారు.వెంకట బుచ్చి మృతదేహాన్ని పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్ సందర్శించి వెంకట బుచ్చి మృతదేహంపై ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.మృతునికి భార్య,కుమారుడు,కుమార్తె ఉన్నారు. వెంకట బుచ్చి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, సీపీఎం జిల్లా నాయకులు నండ్ర ప్రసాద్, పొన్నెకంటి సంగయ్య,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి.మోహన్ రావు,సీపీఎం నాయకులు నందిగామ కృష్ణ,పెంట్యాల నాగేశ్వరరావు,ఏటుకూరి ప్రసాదరావు,మునగాల లాల్ బాబు,తుమాటి నాగయ్య, యల్లంపల్లి నాగయ్య,కర్లపూడి వెంకటేశ్వర్లు, గంగాధర్,మల్లెబోయిన రాజశేఖర్,గుంటి వెంకన్న,కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ,మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకట్రావు, ఎల్.సైదులు ,తుమాటి వంశీ,కోటా శంకర్,బీఆర్ఎస్ నాయకులు నల్లపునేని భాస్కర్ రావు,రమణయ్య, వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# అధ్యక్ష కార్యదర్శులు గా ఏకగ్రీవ ఎన్నిక

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 28 :



మండల పరిధి యజ్ఞ నారాయణపురం గ్రామంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ లో అధ్యక్షులు గా దోమతొట్టి పుల్లయ్య, కార్యదర్శిగా తన్నీరు క్రిష్ణార్జునరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది వీరు ఎన్నిక పట్ల గ్రామ ప్రజలు హర్షణ వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీని పరిరక్షించుకుందాం...

### -వర్గ పోరాటాలను బలోపేతం చేద్దాం...
### -వ్యకాస జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు...
### అట్టహాసంగా రూరల్ మహాసభ





**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:ఖమ్మం రూరల్**

ఉపాధి హామీని పరిరక్షించుకునేందుకు,వర్గ పోరాటాలను బలోపేతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో వ్యకాస ఖమ్మం రూరల్ మండల నాలుగో మహాసభ వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాతల్లో ఒకరైన అమరజీవి వీఎస్. అచ్యుతానందన్ నగర్ లో వ్యకాస సీనియర్ నాయకుడు పొన్నెకంటి సంగయ్య అధ్యక్షతన అట్టహాసంగా సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం పతాకాన్ని పొన్నెకంటి సంగయ్య ఎగురవేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పొన్నం మాట్లాడుతూ... కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ,ప్రతి బడ్జెట్లో కోత విధిస్తూ పేద ప్రజలకు పని లేకుండా చేసేందుకు గత 11 ఏళ్లుగా అనేక కుట్రలు చేస్తుందని విమర్శించారు.పేదల పొట్ట కొట్టి,పెద్దల జేబులు నింపడమే నరేంద్ర మోడీ లక్ష్యం అన్నారు.దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకాన్ని లేకుండా చేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నిస్తున్నారని, ఇప్పటికే నిరుపేదలు అధికంగా ఉన్న పశ్చిమ బెంగాల్ లో ఉపాధి హామీ పథకాన్ని తీసివేసారని తెలిపారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఎన్నో హామీలను ఇచ్చిందని భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు,ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక ఆ ప్రకటనల వూసే ఎత్తడం లేదన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలపై అనేక రూపాలుగా కక్షకట్టడం మంచి పద్ధతి కాదు అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించేందుకు సంఘాలకు అతీతంగా ఉపాధి కార్మికులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతన మండల కమిటీని 27 మందితో ఏకగ్రీవ ఎన్నుకున్నారు.రూరల్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా కారుమంచి గురవయ్య, వడ్లమూడి నాగేశ్వరరావు ఎన్ను కోవడం జరిగింది. ఈ మహాసభలో వ్యకాస జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు,సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు,సంఘం జిల్లా నాయకులు నంద్ర ప్రసాద్,రైతు సంఘం నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,ఐద్వా రాష్ట్ర నాయకులు పెండ్యాల సుమతి,తెల్దారుపల్లి మాజీ సర్పంచ్ తమ్మినేని కమలమ్మ, ప్రజానాట్యమండలి డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ,వ్యకాస నాయ కులు జింక బాలరాజు,కొట్టే రామయ్య,తుమాటి నాగే శ్వరరావు, మొగిలి శెట్టి చంద్రమ్మ,నంద్యాల వాణి,తమ్మనబోయిన ఉష,కత్రం ఉపేందర్, యామిని ఉపేందర్, మడిపల్లి వెంకన్న, మల్లెబోయిన రాజశేఖర్,కెవిపిఎస్ మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకటరావు, ఉపేందర్,జింక బాలరాజు,తుమాటి నాగయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు జక్కంపూడి కృష్ణ,పొన్నం మురళి వ్యకాస నాయకులు గుంటి వెంకన్న,పోతనబోయిన నిర్మల,టేకుమట్ల సీతమ్మ, పోతురాజు సావిత్రి,ఉమ,నూర్జహాన్,సరస్వతీ,సైదమ్మ,గడ్డం చిన్న రామారావు,గుదే మల్లయ్య,బొప్పి భద్రయ్య,పొన్నం సంగయ్య,సోషల్ మీడియా డివిజన్ ఇంచార్జ్ బోడపట్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన గేదెల సేకరణ జరగాలి...

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### -గేదెల సేకరణలో వేగం పెంచాలి
### -ఇందిరా మహిళా డెయిరీ పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఇందిరా మహిళా డెయిరీ లో భాగంగా లబ్ధిదారులకు అందించనున్న గేదెల నాణ్యతతో ఎటువంటి రాజీ లేదని, ఖచ్చితంగా నాణ్యమైన జాతీ, పాల దిగుబడి ఇచ్చే గేదెల సేకరణ జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ గేదెల సేకరణ పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ ఏర్పాటు, విజయవంత నిర్వహణకు పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నాణ్యమైన గేదెల సేకరణ కు పొరుగు రాష్ట్రం సంతలను అధికారులు సందర్శించి గేదెల లభ్యతను పరిశీలించి వచ్చినట్లు తెలిపారు. మొదటి విడతలో 250 గేదెల సేకరణ వెంటనే చేపట్టాలన్నారు. తుని, ఆలమూరు, తణుకు, ఉండి, కంకిపాడు లో గేదెల సేకరణకుగాను బృందాలను పంపాలన్నారు. ఒక్కో బృందంలో 25 మంది లబ్ధిదారులు, 4 గురు అధికారులు ఉన్నట్లు ఆయన అన్నారు.ఈ సమీక్ష లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. పురందర్, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ ఏడి విజయచందర్, ఎఫ్డివో లు మంజుల, వెంకన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి ....

### -అదనపు కలెక్టర్ లు శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి
### -ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజావాణి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజలు సమర్పించిన అర్జీలను అదనపు కలెక్టర్ లు స్వీకరించారు.బోనకల్ మండల కేంద్రానికి చెందిన జే. శైలు ఇందిరమ్మ ఇళ్లు తమకు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ బోనకల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం తమ గ్రామంలో 10 వేల జనాభా నివసిస్తున్నారని, గ్రామంలో ఉన్న గ్రంథాలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, యువతకు పోటీ పరీక్షలకు కావాల్సిన మెటీరియల్ సమకూర్చాలని, 15 లక్షల రూపాయలు మంజూరు చేసి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని నిర్మించి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా లైబ్రేరియన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం ఖమ్మం వయా ముదిగొండ వల్లబి, జగ్గయ్యపేట వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్టీసీ ఖమ్మం ఆర్.ఎం. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఎర్రుపాలెం మండలానికి చెందిన జి. అరుణ తనకు ఆరోగ్యం బాగా లేదని, తాము పూరి గుడిసెలో ఉంటున్నామని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ, ఎర్రుపాలెంకు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ. కే. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో విషాదం

### - గుండెపోటుతో యువకుడు మృతి
### -షెటిల్ ఆడుతూ కుప్పకూలిన రాకేష్



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన తల్లాడ మండలంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తల్లాడకు చెందిన గుండ్ల రాకేష్ (25) హైదరాబాదు లోని ఓ ప్రైవేట్ ఎలక్ట్రానిక్ కార్ షోరూమ్ లో ఎంప్లాయ్ గా పనిచేస్తున్నాడు. రాకేష్ కు షెటిల్ ఆడే అలవాటు ఉండటంతో హైదరాబాదులోని నాగోల్ స్టేడియంలో షెటిల్ ఆడుతు ండగా ఒక్కసారిగా కుప్ప కూలిపోవడంతో గమనించిన స్నేహితులు దగ్గరలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. మృతులు మేజర్ పంచాయతీ తల్లాడకు మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు కుమారుడు.

## 'దండి'కి రియల్ఎస్టేట్- ప్రైవేట్ స్కూల్స్ నిర్వాహకుల అభినందన





**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**

సిపిఐ జిల్లా కార్యదర్శిగా నూతన బాధ్యతలు స్వీకరించిన దండి సురేష్ ను ప్రముఖ రియాల్టర్లు- ఖమ్మం రూరల్ మండలం ప్రైవేట్ స్కూల్స్ నిర్వాహకులు సోమవారం కలిశారు. ఈ మేరకు ఏదు లాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం డివిజన్లోని ఆయన నివాసంలో పుష్పగుచ్ఛాలను అందజేసి శాలువవతో సత్కరించారు. అలాగే తెలంగాణ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, డిసిసిబి కామేపల్లి బ్రాంచ్ మేనేజర్ మేళ్లచెరువు రామస్వామి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛని అందజేశారు. ఈ కార్యక్రమంలో రియాల్టర్లు జూలకంటి శ్రీనివాస్ రావు, శాబాద్ మాధవరెడ్డి, కడుదుల యోగేందర్ రెడ్డి , నరేందర్ రెడ్డి , ప్రైవేట్ స్కూల్స్ నిర్వాహకులు కాంతారావు, శంకరయ్య, పవన్ ,ఆర్ వి ఎస్ యాదవ్ , సంపత్, సదన్ , నవీన్ , మిడకంటి ఉమా, పోలంపల్లి దుర్గ , రమేష్, పిచ్చయ్య ,విజయ్ , సతీష్ , సిపిఐ సీని యర్ నాయకుడు వెంపటి కృష్ణమూర్తి , తెలంగాణ రాష్ట్ర రైతు సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన్న వెంకటరెడ్డి , సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.ల

## బాధితులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండలం పండితా పురం గ్రామానికి చెందిన పలిమెల రామ్మూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబాన్ని ఓదార్చి నేనున్నానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో అర్హులైన నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు, రేషన్ కార్డు తప్పనిసరిగా ఇప్పిస్తానని, ఇలాంటి పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదని, గ్రామంలో రానివాళ్లు ఎవరైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని, అర్హులని భావిస్తే తప్పకుండా వారికి మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, గుండ్ల ఏసోబు, సూతగాని అబ్రహం, భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు పలిమెల రవి, పలిమెల వెంకయ్య, బాధవత్ నాగరాజు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
మంగళవారం 29 జూలై 2025

# పర్యాటక హబ్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లా

- టెంపుల్ టూరిజానికి సర్కార్ కసరత్తు
- టెంపుల్ టూరిజంకు కేరాఫ్ గా భద్రాద్రి
- పటిష్ట ప్రణాళికలతో అభివృద్ధికి చర్యలు
- 500 ఎకరాల విస్తీర్ణంలో ఏకో టూరిజం
- సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల, జూపల్లి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి కేంద్ర బిందువుగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాను పర్యాటక హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచించాలని, రాష్ట్రానికి పర్యాటకంలో తలమానికంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశిం చారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, ప్రొబిషన్, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎం.డి.వల్లూరి క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి పరిచి టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని,ఏకో, టెంపుల్ టూరిజంల అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలని మంత్రులు ఆదేశించారు. నేలకొండపల్లి వద్ద ఉన్న బౌద్ధస్థూపం, పర్ణశాల, భద్రాచలం టెంపుల్ ప్రాంతాలలో విస్తృత అభివృద్ధికి ప్రణాళికలు రచించాలన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా అన్ని హంగులతో భక్తి భావం ఉట్టిపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరితహోటల్, తల్లాడ మండలంలో కనిగిరిహిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కును నూతన హంగులతో పచ్చదనం, ఆధునిక వసతులు కల్పించాలని సూచించారు. ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే నగరానికి మణిహారంగా నిలవాలన్నారు. ఖమ్మంలో కొత్తగా ఒక హరిత హోటల్‌లను త్వరితగతిన నిర్మించేందుకు ప్రతిపాదనలను మరియు నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో టూరిజం డెవలప్‌మెంట్‌కు అనువైన వాతావరణం, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఆలయాలు ఉన్నాయని, వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని మంత్రులు అభిప్రాయ పడ్డారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం రామాల యంను మరింత అభివృద్ధిపరిచి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు. తెలంగాణ పర్యాటక రంగానికి భద్రాద్రి రామలయం తలమాని కంగా నిలిచేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి టూరిజం డిపార్టుమెంట్, కార్పొరేషన్‌లు కృషి చేయాలని మంత్రులు తెలిపారు. అందుకు కావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని, ప్రైవేట్ భాగస్వామ్యంలో గాని వెంటనే మంజూరి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో టూరిజం డిపార్టుమెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలో టూరిజం అభివృద్ధి కోసం తగు కార్యాచరణను







రూపొందించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి పర్యటించేలోగా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం పట్టణ సమీపంలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్ అటవీ ప్రాంతంలో ఏకో టూరిజంకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఖమ్మం పట్టణంలో హరిత హోటల్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. కొత్తగూడెంలో ఉన్న హరితహోటల్ ని అందుబాటులోకి తీసుకురా వాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు ,జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించి, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎండీ, టూరిజంను మంత్రులు ఆదేశించారు.

# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ సవరించిన అంచనాలకు సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్

**-రూ 13,058 కోట్ల నుంచిరూ 19,325 కోట్లకు సవరించిన అంచనాలకు ఆమోదం**
**-సీఎం రేవంత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి తుమ్మల**
**-ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ మరియు మంత్రివర్గానికి ధన్యవాదాలు**
**-గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం**
**-సవరించిన అంచనాలతో మూడు జిల్లాలు 11 నియోజకవర్గాలకు లబ్ధి, -సాగులోకి 3,29,000 ఎకరాల కొత్త ఆయకట్టు, -3,45,000 ఎకరాల స్థిరీకరణ ఆయకట్టు**
**-బీడు భూములన్ని సస్యశ్యామలం**
**-ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం**
**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల**


**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ సవరించిన అంచనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అభ్యర్థనకు నేడు క్యాబినేట్ ఆమోదం తెలిపింది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ.13,057 కోట్ల నుంచి రూ.19,325 కోట్ల వరకు అనుమతి అనుమతిస్తూ రేవంత్ రెడ్డి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మరో మూడు జిల్లాలలో గోదావరి జలాలు పరుగులు పెట్టనున్నాయి. ప్రధాన పంట కాలువలు అన్ని ఆధునీకరణ, మరమ్మత్తులు చేపట్టనున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా సస్యశ్యామలం కానుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వరప్రదాయనిగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము నిలుస్తుందని, సవరించిన అంచనాలకు ఆమోదం తెలపాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. మంత్రి తుమ్మల అడిగిందే తడువుగా సీఎం రేవంత్ రెడ్డి సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపి శరవేగంగా పనులు ప్రారంభించాలని సూచించారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్యశ్యామలం కానుంది.

**సీఎంకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్గానికి వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల శ్రేయస్సుకు రైతాంగ అభ్యున్నతికి, ప్రగతి కోసం కాంగ్రెస్ సర్కారు ప్రతినిత్యం పనిచేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను అడిగిన ప్రతి అంశాన్ని వెంటనే పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. రైతన్నల శ్రేయసుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ సవరించిన అంచనాలతో లక్షలాది ఎకరాల బీడు భూముల రూపు రేఖలు మారనున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు పరవళ్ళు తొక్కుతాయని ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తెలంగాణ చరిత్రలో అద్భుతాన్ని ఆవిష్కరిస్తుందన్నారు. పచ్చని పొలాలతో పరిడవిల్లే తెలంగాణకు సీతారామ సాక్ష్యంగా నిలుస్తుందన్నారు.

**సీతారామ సవరించిన అంచనాలతో ప్రయోజనం....**

ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో 11 నియోజకవర్గాలు 31 మండలాల్లో 3,29,000 ఎకరాల కొత్త ఆయకట్టు మరియు 3,45,000 ఎకరాల స్థిరీకరణ ఆయకట్టు సాగుబడిలోనికి వస్తుంది. ప్రస్తుతం సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ 104 కిలోమీటరు వరకు పూర్తి చేశారు. సీతారామ ప్రాజెక్టు పరిధిలోని అన్ని పంట కాలువలు ఆధునికరణ మరమ్మత్తులు చేపట్టనున్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు, ఉమ్మడి జిల్లా కు త్రాగునీరు అందనుంది. పచ్చని పంట పొలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పైర్లతో కళకళలాడనుంది. సత్తుపల్లి ట్రంకు (టన్నెల్) %ఐ% పాలేరు లింకు కాలువలో 60 కిలోమీటర్ల వరకు పూర్తి అయింది. మిగిలిన 125 కిలోమీటర్ల కాలువ పనులు పురోగతిలో ఉంది. ఇది ఏడాది కాలంలో పూర్తికానుంది.్ష8 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ లు అన్నింటికీ టెండర్స్ పిలిచారు. దీనికి సంబంధించిన భూసేకరణ నిమిత్తము %ఖా% షెడ్యూల్స్ సంబందిత జిల్లా కలెక్టర్ ( ఖమ్మం , కొత్తగూడెం) పూర్తి చేయనున్నారు. దీనికి సంబంధించి గ్రామ సభలు మరియు ఎంజాయ్మెంట్ సర్వే పురోగతి దశలో ఉంది.డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ భూసేకరణ పనులు, ఆరు నెలలలోగా నోటిఫికేషన్ స్టేజ్ లోకి వస్తాయి. వెంటనే కాలువల పనులు మొదలు పెట్టి త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుంది. రెండు సంవత్సరముల కాలములో ఈ కాలువలు పూర్తి చేసేలా చర్యలు తీసుకొనున్నారు.్షఈ సంవత్సరం జూన్



ఆఖరుకు రాబోయే ఖరీఫ్ సీజన్ లో 1,600 క్యూసెక్కులు నీరు విడుదల చేయడం జరుగుతుంది. దీని ద్వారా నాగార్జునసాగర్ ఆయకట్టు 1,21,000 ఎకరాలకు ఆయకట్టుకు , మరో 10,000 ఎకరాలు చిన్న నీటిపారుదల చెరువుల కు నీరు అందనుంది. ఈ ప్రాజెక్టుకు సవరించిన అంచనా మంజురు చేయడం వలన ప్యాకేజీ 9 లో యాతలకుంట టన్నెల్ పూర్తి చేసి సుమారు 120 చెరువులకు డిసెంబర్ నెలలోగా నీరు ఇవ్వటం నిమిత్తము ప్రణాళికలు చేసి పనులు జరుగుచున్నవి. ఈ ప్రాజె క్టుకు సవరించిన అంచనా మంజురు చేయడం వలన జూలూరుపాడు టన్నెల్ మొదలుపెట్టి త్వరగతిగా పూర్తి చేసి 2026 చివరి నాటికి పాలేరుకు నీటి సరఫరా చేయటం కొరకు ప్రణాళిక చేయడం జరిగింది. సీతారామ ప్రాజెక్టు మరియు సీతమ్మ సాగర్ ప్రాజెక్టులకు డిపిఆర్ (%ఖా=%) కు సంబంధించి సెంట్రల్ వాటర్ కమిషన్ (%జఔజ%) వారి నుండి సాంకేతిక సలహా కమిటీ అన్ని డిజైన్లకు అనుమతించింది. తద్వారా పూర్తి స్థాయిలో సాగునీటిని రైతాంగానికి అందించడం, పరిశ్రమలకు మరియు మిషన్ భగిరథ పథకము ద్వారా త్రాగు నీటిని అందించడం జరుగుతుంది.